

# గిరిజన సాంప్రదాయాలు రామయ్య భక్తులకు తెలిసేలా ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ జితేష్

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 28, డిసెంబర్ 2024 16 పేజీలు





కబ్జా చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన ప్రభుత్వ స్థలం ఇదే...

# సర్కారు భూములు హాంఫట్

## యథేచ్ఛగా సర్కార్ భూములు కబ్జా...

కొండలు, గుట్టలు గాయబ్...

సర్వే నంబర్లను సైతం మార్చేస్తున్న అక్రమార్కులు

సర్వే నంబర్ 444కు బదులుగా 431 సర్వేనంబర్ ప్రత్యక్షం.!!

కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే ఈ కబ్జాలు

రెవెన్యూ అధికారులను పక్కదోవ పట్టిస్తున్న కబ్జాదారులు

పాల్వంచ, ప్రభాతవార్త: అసలు ఆ సర్వే నంబర్‌లో ఎవరైనా సరే అడుగు పెట్టడానికి కూడా వీల్లేదు... ఎందుకంటే అది సర్కార్ భూములు కాబట్టి... అయినా కానీ అధికారుల కళ్లుగప్పి మరీ అదే సర్వే నంబర్‌లో ఉన్న భూమిలో దర్జాగా కబ్జాలు చేసుకుంటూ సర్వే నంబర్లను సైతం మార్చేసి కొత్తగా వారే నంబర్లు సృష్టించి... యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు... ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతంలో, జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి, లేదా మున్సిపాలిటీకి దూరంగా ఉందనుకుంటే పొరపాటే.. ఎందుకంటే జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటూ దురంలోనే ఈ వ్యవహారం సాగుతోంది.. అసలు అది ప్రభుత్వ భూమి కదా అని ప్రజలకు అనుమానం వచ్చినా కానీ... లేదంటే లేదు... ఎందుకంటే ప్రభుత్వ సర్వే నంబర్ 444, కానీ ఈ భూమి సర్వే నంబర్ 431 అని తప్పుడు ఆధారాలు చూపిస్తూ అందరినీ బురిడీ కొట్టిస్తున్నారు.

2 లో..



# ఆత్మహత్యా..? పరువు హత్యా..?

పదిమంది దోషులు తప్పించుకున్నా ఒక నిర్దోషికి శిక్ష పడకూడదు అన్న భారత న్యాయ సంహిత సూత్రం భిన్నంగా మారిందా అన్న రీతిలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోతున్న కేసుల దర్యాప్తు సాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. మనిషి శరీరానికి ఇతరుల వలన గాని ప్రమాదం వలన గాని గాయమైనా కూడా కేసులు నమోదు చేయాలని చట్టం చెప్తుంటే ఎందుకు భిన్నంగా మనుషులే మాయ మైపోతున్నా కంటికి కనపడనట్లు చట్టం వ్యవహ రిస్తుండడం సమాజం లో నెలకొన్న సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్య పు ఆదేశాలకు చట్టం చుట్టంగా మారుతుందన్న ఆక్షేపణలు అపవాదులు ఉన్నాయి. సెక్షన్ 174 సిఆర్‌పిసి ప్రస్తుత బిఎన్ఎస్ఎస్ చట్టం పరిధిలో నమోదైన కేసుల్లో జరుగుతున్న దర్యాప్తు ఈ డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తుంది.

ఖమ్మం జిల్లా క్రైం, ప్రభాతవార్త


- పరువు మాటునమాయమై.. పోతున్న ప్రాణాలెన్నో
- గుట్టుచప్పుడు కాకుండా మరుగున పడుతున్న సంఘటనలు
- 174సీఆర్‌పిసీ, బిఎన్ఎస్ఎస్ పరిధిలో నమోదు కానీ కేసులు ఎన్నో..
- అనుమానాస్పద కేసుల్లో బహిర్గతం కానీ నిజాలెన్నో...
- తెల్లారేసరికి విగత జీవిగా ఎలా మారింది..?
- చనిపోయిన గంటకి అంత్యక్రియలు ఎందుకు పూర్తి చేశారు....?
- మధిర నడిబొడ్డున జరిగిన సంఘటన కంచే కేనా...?
- తమకు సమాచారం లేదంటున్న ఖాకీలు...?

ఖమ్మం జిల్లా క్రైం ప్రభాతవార్త మారుతున్న కాలం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం వెరసి నేటి యువతలో ప్రేమ ఆకర్షణ అనే పదాలకు అర్థం లేకుండా జీవితపు అడుగుల్లో స్థిరత్వం లేకుండానే పెద్దలను ఎదిరించి నిర్ణయాలు తీసుకునే సందర్భాలు కోకొల్లలుగా

2 లో..



# దమ్మపేట ఎమ్మార్వోపై.. రెవెన్యూ మంత్రి.. డేగ కన్ను?



- పొంగులేటి ప్రకటనతో రాష్ట్రవ్యాప్త చర్చ
- అసలీ కార్యాలయంలో ఏం జరుగుతున్నది
- దొంగవారసత్వాల ప్రస్తావన ఎందుకు వచ్చింది
- ఏజన్సీ చట్టాలకు నిప్పుపెట్టినవాళ్లలో పెద్దలున్నారా
- అట్టుడుకుతున్న అశ్వారావుపేట నియోజకవర్గం

అశ్వారావుపేట, ప్రభాతవార్త

రాష్ట్రంపై ఓ కన్ను..దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంపై రెండో కన్ను అంటూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నట్లుగా ఓ పత్రిక కథనాన్ని అందించింది (వార్త కాదు). ఆ పత్రికలోని ఈ వార్త మండల ఏజన్సీని గడగడలాడించింది. కొన్ని వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. మొన్న గురువారం ఆయన స్వయంగా కార్యాలయాన్ని తనిఖీచేసి..చాలా సేపు అనేక కోణాల్లో వివరాలు అడిగారు.

# సర్కార్ భూములు హాం..ఫట్

(మొదటి పేజీ తరువాయి..)

అయితే అసలు రికార్డుల్లో సర్వే నంబర్ 431 ఉందా.. లేదా..? అని అనుమానాలు వచ్చినా కానీ ప్రజలను ఏ మార్పి మరి కబ్జాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా రెవెన్యూ అధికారులకు ఎక్కడ ఏ సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఎంతుంది, ప్రైవేట్ భూమి ఎంత, సాగులో ఉన్న భూమి, ఇలా అన్ని వివరాలు ఉంటాయి. అయితే అధికారులు కూడా ఈ సర్వే నంబర్లు మార్పు చేసి భూములను కబ్జా చేసుకుంటుంటే ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు...

**- యధేచ్ఛగా సర్కార్ భూములు కబ్జా...**

ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం, అధికారులు పనిచేస్తారనే మాట కంటిచూపు మేరలో కనిపించడం కష్టంగా మారిపోయింది. రాజకీయ ప్రభావం, ఒత్తిళ్లతో అధికారులు పనిచేయడం పరిపాటిగా మారింది. అధికారం ఏ పార్టీ ఉంటే ఆ నేతలకు వంతపాడడమే ప్రభుత్వ అధికారుల విధిగా మారినట్లు స్పష్టమవుతున్నది. గత ప్రభుత్వంలో అందిన కాడికి భూములను దోచుకుంటున్నారనే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ పార్టీ నేతలు ఆరోపణలు చేశారు. కానీ గతంలో ఆరోపణలు చేసిన వారు ఇప్పుడు అధికారంలోకి రాగానే వారు కూడా దోచుకోవడం మొదలు పెట్టేశారు. ఈ ప్రభుత్వంలో అధికార పార్టీ నేతల ఆగడాలు మూరుమైనట్లు కనిపిస్తున్నది. గత ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్, దేవాదాయ, భూదాన్ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టి అధీనంలోకి తీసుకుంటుందని భావిస్తున్నారు. కానీ ఆ భూములను కాపాడడం దేవుడెరుగు.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవు తున్నా కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూములు బడా వ్యాపారులు, రాజకీయ ప్రభావంతో అక్రమాలకు పాల్పడుతున్నా కానీ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు ఊతమిస్తున్నది.

**- కబ్జాలు జరుగుతున్నా... కన్నెత్తి చూడని అధికారులు...**

జిల్లాలో కోట్లు విలువ చేసే భూములను అప్పనంగా ఆక్రమిస్తుంటే పట్టించుకునే నాథుడే లేకపోవడం గమనార్హం.కొండలు, గుట్టలు గాయబ్ అవుతున్నాయి.ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూములను ఆసరాగా చేసుకొని పట్టా భూములను కొనుగోలు చేసి రియల్ వ్యాపారం సాగిస్తున్నారు. మరికొంత మంది వ్యాపారులు అధికారులను ప్రభావితం చేసే రాజకీయ నేతల అండదండలతో ఏకంగా అసైన్డ్, సీలింగ్ భూములను కొనుగోలు చేస్తున్నారు. అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పట్టా భూములుగా మార్చుకుంటున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు రాజకీయ నేతలకు అండగా పనిచేస్తూ ప్రభుత్వ భూములను కాజేశారని గగ్గోలు పెట్టారు. నేడు అదే అధికారులు ఏ పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు దోచు కుంటే తప్పు లేదు కానీ ఇప్పుడు మేం అధికా రంలోకి వచ్చాక మాకు అందిన కాడికి దోచు కుంటాం.. మమ్మల్ని అడిగే వారు ఎవరూ లేరంటూ ఎవరికి వారు దోచుకునే పనిలో వద్దారని పలువురు ఆరోపిస్తున్నారు. అయినా కానీ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లు విలువ చేసే భూములు దోచుకుంటున్నా కానీ నోరు మెదపడం లేదని, పేదవాళ్లు గుడిసెలు వేసుకుంటూ మాత్రం సెక్షన్లు, చట్టాలు అన్నీ గుర్తుకొస్తాయని, పేదవాడికి ఒక న్యాయం, ఉన్నవాడికి ఒక న్యాయమా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- సర్వే నంబర్లను సైతం మార్చేస్తున్న అక్రమార్కులు..?**

కలెక్టరేట్కు కూతవేటు దూరంలో పాల్వంచ పట్టణ నవభారత్ సర్వే నంబర్ 444లో 72ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయి. గతంలో 17మంది పేద ప్రజలకు ఆ భూమిని ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ సర్వే నంబర్ లోని భూములను భూకబ్జా దారులు ఆధీనంలోకి తీసుకొని 444సర్వే నంబర్కు బదులుగా 431 సర్వే నంబర్ తో తప్పుడు విధానంలో రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలు, కొండలు, నాలాలు, కాల్వలు నిబంధనలను విరుద్ధంగా నాశనం చేస్తున్నారు. పర్యావరణాన్ని నాశనం చేసే ఎలాంటి చర్యలకు పాల్పడినా వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేయాలి. కానీ ఇవేమీ పరిగణనలోకి తీసుకోకుండా తూతూమంత్రంగా పనులు నిలిపివేయడం, ఆ తర్వాత యథావిధిగా పనులు ప్రారంభించడం అలవాటుగా మారిపోయింది. దీనంతటికీ కారణం ప్రభుత్వ పెద్దల ఒత్తిడి, ఉన్నతాధికారుల లాలూచి పద్ధతితోనే అక్రమాలు జరుగుతాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటిపై చర్యలుండవు.పాల్వంచ మండలం నవభారత్ గ్రామంలోని సర్వే నంబర్

**444లో అసైన్డ్**

భూమి ఉంది. ఈ సర్వే నంబర్లో 17 ఎకరాల భూమి ఓ వ్యాపారి ఆక్రమించి లేఔట్ నిర్మిస్తున్నారు. ఈ ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు అధికారులు ఎందుకు జంకుతున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మహత్యా...? పరువు హత్యా...?

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతున్నాయి... ఇలా పెద్దలకు తెలిసి వారి ప్రేమ ను అంగీకరించకుండా పోయిన సంఘటనల్లో యువత ఆత్మహత్యలకు పాల్పడడం, పరువు పేరుతో తల్లిదండ్రులు ఆత్మహత్యలుగా సృష్టించి వారిని కడ తీర్చు సంఘటనలు ఇటీవల కాలంలో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. అలాగే గ్రామాల్లో పేద బడుగు బలహీన వర్గాల్లో చేసుకొని జీవనం సాగిస్తున్న మహిళలపై జరుగుతున్న అత్యాచార సంఘటనలు గుట్టుచప్పుడు కాకుండా సెటిల్మెంట్లు జరుగుతుండడం పరిపాటిగా మారింది. ఇటీవల ఖమ్మం జిల్లా పరిధిలో చోటుచేసుకున్న వెలుగు చూసిన హత్య సంఘటనలు ఆర్థిక అంశాలకు ముడిపడి ఉండగా కొన్ని కేసుల్లో అసలు ఎఫ్ ఐ ఆర్ ఏ లేకుండా ఎలా చనిపోయారు అనేది కూడా సమాజానికి తెలియకుండానే ముక్కుపచ్చలారని ఆడకూతుర్ని( మైనర్) ఖననం చేసిన సంఘటనలు చట్టం కంటికి కనపడకపోవడం దురదృష్టకరం.

సమాజంలో ఏదో ఒక స్థితిలో గుర్తింపు కలిగి ఉంటే చాలు వాడు ఏది చేసినా అంతా గప్ చుప్ అన్న రీతిలో అటు చట్టము మీడియా సామాజిక వర్గం అంతా క్షణాల్లో మసిపూసి మారేడు కాయ చేసే దిశగా పరిస్థితులను చక్కదిద్దే విధంగా వ్యవహరిస్తుండడం ఇటీవల కాలంలో చట్టంపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి విఘాతంగా మారే దిశగా చర్చనీయాంశంగా మారింది.

ఒక మనిషి ఏదో ఒక కారణం చేతనే అనారోగ్యానికి గురికావడం లేదా ప్రమాదంతోనో మృతి చెందడం సహజంగా జరుగుతుంది. అదే క్రమంలో క్షణికావేశంలోనూ ఆర్థిక సమస్యలతోనూ కుటుంబ సమస్యలతోనూ కొంతమంది బలవన్మరణానికి పాల్పడడం జరుగుతున్న తీరు. అయితే ప్రస్తుత చట్ట పరిధిలో ప్రాణ,మాన, ఆస్తి స్థిరాస్తి చరాస్తి ఇతర వ్యక్తిత్వ ఆత్మ సంబంధ అంశాలతో జరిగే నేరసంబంధ సంఘటనలపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాల్సిన పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తూ, తెల్లారేసరికి కళ్ళముందే ఓ ముక్కుపచ్చలారని సరస్వతీ పుత్రురాలుగా గుర్తింపు పొందిన కూతురు అనుమానాస్పద స్థితిలో తనువుచాలిస్తే క్షణాల్లో అంత్యక్రియలు పూర్తిచేసినా కనీసం స్పందన లేకపోవడం విమర్శలకు నిలువెత్తు సాక్ష్యంగా మారింది. అడుగడుగునా అనుమానపు అంశాలే వెలుగు చూసిన ఈ సంఘటనలో ఆ యువతిది ఆత్మహత్యా, లేదా అనేది తెలియని పరిస్థితి. అసలు ఆ కూతురు ఎలా మృతి చెందింది అనేది ఇంట్లో వారికి తప్ప నిగూఢమైన నిజం ఏమిటనేది ప్రశ్నించే వారే లేకుండా పోయారు. విషయం నలుగురికి తెలిసే లోగానే హడావుడిగా మృతదేహాన్ని స్మశానానికి తరలించడం ఖననం చేయడం జరిగిపోయాయి. ఒక అవివాహిత మృతిచెందితే హైందవ సాంప్రదాయం మేరకు చేయాల్సిన అంతిమ సంస్కార పద్ధతికి భిన్నంగా ఈ బిడ్డ ను ఆనవాలు లేకుండా ఖననం చేయడం అనుమానాలకు తావిచ్చేదిగా మారింది. ఈ సంఘటన మధిర నియోజకవర్గ కేంద్రంలో ఇటీవలి జరగగా, పరువు హత్యగా కొందరు, ఆత్మహత్య చేసుకున్నది అన్న కోణంలో మరికొందరు ఎవరికి తోచింది వారు అభిప్రాయపడటం పట్టణంలో చర్చనీయాంశంగా ఆ కూతురు మృతి సంఘటన జరగడం గమనార్హం. కాగా ఈ సంఘటనపై ఇప్పటివరకు ఎటువంటి విచారణ జరగకపోగా, ఆడ కూతురు మృతి పై అనేక సందేహాలు ప్రజల్లో వెల్లడవుతున్న స్థితి. ఈ కేసుకు సంబంధించి పోలీసులకు కనీస ఫిర్యాదు చేయకుండా వ్యవహరించడమే కాకుండా, అసలు ఆ కూతురు ఉనికి అనేది లేదనే విధంగా వ్యవహారం ముగిసిపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ కూతురికి వచ్చిన బాధేంటి, ఆ బాధకు కారణమైన వారెవరు, ఆత్మహత్య చేసుకోవాల్సినంత అవసరమేంటి, తల్లిదండ్రులు పరిష్కరించలేని సమస్య ఏంటి, ప్రేమ వ్యవహారం కారణమా, ఆమె చదువుతున్న కళాశాలలో జరిగిన సంఘటనలు ఏంటి, ఎందుకు ఆ బిడ్డ ఆ రాత్రి నరకం అనుభవించింది, తెల్లారేసరికి విగత జీవిగా ఎలా మారింది. మృతురాలి మెడపై ఉన్న గాట్లు ఏమిటి,? ముఖంపై గాయాలు ఎందుకయ్యాయి,? అత్యంత ప్రేమ కనపరిచే కూతురు చనిపోతే ఆ తండ్రి ఎందుకు వెంటనే అంత్యక్రియలు చేయాలని ఆరాటపడ్డాడు,? చుట్టాలు బంధువులకు తెలియకుండానే క్షణాల్లో ఎందుకు అలా చేశాడు?, కనీసం కూతురు ఫోటో కూడా తీయకుండా ఎందుకు మీడియాను అడ్డుకున్నాడు? సంఘటనకు కొద్ది రోజులుగా ఆ కుటుంబంలో జరుగుతున్న ఘర్షణలు సంఘర్షణలు ఏమిటి? ఇవన్నీ ..పరువు..తో కూడి ఉండడం సామాన్యుల నుండి నేటికీ వెలువెత్తుతున్న ప్రశ్నలు. కన్న కూతురు చావుకు కారణం పై అంతు తేల్చుకునేందుకు సిద్ధమయ్యే తల్లిదండ్రులు ఎందుకు కూతురు చనిపోయిన తరువాత కనీసం ఆమె ను గుర్తు చేసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం లో దాగున్న మర్మం ఏంటిది? నిజంగా మధిర పట్టణ నడిబొడ్డులో జరిగిన సంఘటన బలవన్మరణమా? లేక ఆ కోణంలో జరిగిన పరువు హత్య అనేది ఇప్పటికైనా పోలీసులు సుమోటోగా కేసు విచారణ చేయాల్సిన అవసరం ఉంది. చిన్న సమాచారం తెలిస్తేనే కాపీ పేస్టులతో సంచలనాలకు తెరతీసే మీడియా ఎందుకు ఈ సంఘటనలో ముఖం చాటేసింది.? భారత శిక్షాస్మృతి చట్టం న్యాయం దేశంలోని పౌరులందరికీ ఒకే లా వర్తిస్తుందనేది మూల సూత్రం. ఇందుకు భిన్నంగా గుట్టు చప్పుడు కాకుండా కాలయములుగా మారుతున్న కుటుంబ సభ్యులు చట్ట పరిధిలో దోషులుగా నిలబడే పరిస్థితిలు లేకుండా పోవడం దురదృష్టకరం. సామాజిక ఆర్థిక రాజకీయ బలం అండదండలు అంశాలు సమాజంలో గుట్టు విప్పకుండా చేస్తున్న, జరిగిన సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యంగా ఈ కేసు దర్యాప్తు అవసరం ఉందని, మృతి చెందిన మైనర్ బాలిక సంఘటనపై నిజా నిజాలు వెలుగు చూడడం ద్వారా ఆ కూతురు ఆత్మ కు శాంతి చేకూరేలా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉన్నదనేది యదార్థం.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి

**-సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ డిమాండ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులకు 9 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. మొదటి రోజు సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కోశాధికారి ప్రారంభించి మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని, ఎన్నికల ముందు కార్మికులకు హామీ ఇచ్చిందని, కానీ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం గడుస్తున్నా అట్టి హామీలు తీర్చకపోగా వారికి చెల్లించాల్సిన పెండింగ్ జీతాలను కూడా ఇవ్వకుండా మానసిక క్షోభకు గురి చేస్తుందని, కార్మికులకు జీతాలు రాక కుటుంబాన్ని నడపలేక అప్పుల భారంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆమె అన్నారు. గ్రామాలను, గ్రామ ప్రజలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యాన్ని, ప్రాణాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో నరేష్, భవాని, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామకృష్ణ, జానకి, జంపన్న, నర్సింహారావు, సునీత, శ్రీను, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు**

**సారపాక, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన టోకెన్ సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాండవుల రామనాథం, భయ్యా రాము, కత్తి ప్రతాప్, ఏనుగుల వెంకన్న, యాకోబు, సురేష్, ఏడుకొండలు, పద్మ, రాధా, దమంతి, సునీత, నాగమణి, రాణి, సరూప, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ గ్రేవ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**- విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**- సిబ్బందికి నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి**
**- చుంచుపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*
పెండింగ్ గ్రేవ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులతో పాటు సిబ్బంది విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొదటగా మొక్కని నాటారు. సర్కిల్ ఆఫీస్‌లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి



కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన





సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ, ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ, పెండింగ్ సమన్లు, వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని పనిచేయాలని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి, సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను డిఎస్పి పరిశీలించారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అధిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి తెలిపారు. త్వరలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్స్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి, ట్రైనీ ఎస్సై అఖిల, సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వరుస ప్రమాదాలు

**-నిర్లక్ష్యం నీడలో ఆర్ అండ్ బి అధికారులు**
**- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల పరిస్థితి విషమమం**
**- డివైడర్, నిర్మాణంలో ఎలాంటి హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయని కాంట్రాక్టర్**

*ఖమ్మంరూరల్ ప్రభాతవార్త :*
మండల పరిధి లోని కోదాడ క్రాస్ రోడ్ నుండి మద్దులపల్లి వరకు డివైడర్ తో పాటు రోడ్డు వెడల్పు లో భాగంగా పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న క్రమంలో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి హెచ్చరిక బోర్లు ఏర్పాటు చేయకపోవడంతో వరస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు



తెలుపుతున్నారు. శుక్రవారం తెల్దారుపల్లి నుండి ఖమ్మం వెళ్తున్న ద్విచక్ర వాహనం డివైడర్ గుంత లోపడి తీవ్ర గాయాలకు గురయ్యారు. వారిలో ఒకరి పరిస్థితి విషమమం ఉంది. డివైడర్ కోసం




త్రవ్విన ప్రాంతంలో ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడం వలన రాత్రి సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. పని జరుగుతున్న సమయంలో ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడం తోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారా లేదా అనేది కూడా పరిశీలించకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే డివైడర్ కోసం తవ్వడం ద్వారా రోడ్డులు ఇరువైపులా ఇరుకు గా మారాయి. భారీ వాహనాలు రావడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్లు వాహనాలకు తగడం వలన వాహనాలు ముందుకు వెళ్లడానికి సమయం పడుతుంది. దీనివలన ట్రాఫిక్ జామ్ జరుగుతుందని స్థానిక ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు సదరు కాంట్రాక్టర్ ఇకనైనా దృష్టి సారించి రోడ్డు వెడల్పులో భాగంగా చెట్లను తొలగించిన తర్వాత రోడ్డు వెడల్పు తో డివైడర్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత సోమవారం కాంట్రాక్టర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో మద్దులపల్లి ఎస్ ఆర్ నగర్ సమీపంలో రాత్రిపూట ద్విచక్ర వాహనంపై



వస్తున్న ఇద్దరు యువకులు డివైడర్ కోసం తవ్విన గుంతలో పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇది ఇలా ఉంటే మరొక వ్యక్తి అదే ప్రాంతంలో గుంత లో పడడంతో ఒళ్లంతా డొక్కా పోయి తీవ్ర గాయాలు అయ్యాయి. మరో కారు గుంత లో పడి ముందుకు పోవడంతో ఎలాంటి వాహనాలు ఎదురు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ విషయం తెలిసిన స్థానికులు సిఐ ముష్క రాజుకు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన భారీ కేడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. సదరు కాంట్రాక్టర్ మాత్రం ఇవేమీ పట్టనట్లు తన పని తాను చేసుకుంటూ వెళుతున్నాడు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు సదరు కాంట్రాక్టర్ నిర్లక్షయాన్ని వీడి హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసి చెట్లను తొలగించిన తర్వాత రోడ్ల వెడల్పు ఏర్పాటుతోపాటు డివైడర్



నిర్మాణం చేవట్టాలని కోరుతున్నారు. డివైడర్ నిర్మాణం పనులు [illegible] జరుతున్నాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. డివైడర్ కనీసం మూడు అడుగుల ఎత్తు పెంచాలని ప్రజలుకోరుతున్నారు. ఈ ప్రమాదలకు ఆర్ అండ్ అధికారులు, సదరు కాంట్రాక్టర్ నిర్లక్షయం వలనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



*కారేపల్లి డిసెంబర్ 27 ప్రభాతవా ర్త*
సింగరేణి మండలం కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో సోలార్ ప్లాంట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అ మృతి



చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి ఈ ఘటనలోఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల మల్లయ్య...40 సంవత్స రాలు , మృతి చెందగా మారుతి వెంకటేష్ కు కాళ్లు చేతులు విరగడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు కారేపల్లి ఎస్సై రాజారాం కథనం ఉసిరికాయలపల్లి శివారులో ఓపెన్ కాస్ట్ ప్రాంతంలో మూలమలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఎదురుగా వచ్చి ఢీకోవడంతో కోవడం రోడ్డు ప్రమాదం జరిగినది . ఈ ప్రమాదంలో సంఘటన తలం వద్ద అక్కడికక్కడే ఎల్లావుల మల్లయ్య సన్నాఫ్ మాలాద్రి మృతి చెందాడు. ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన వాడు మాలాద్రి టీవీఎస్ ఎక్సెల్ (ట్స్ 040038)పై ఉసిరికాయలపల్లి నుండి ఇల్లందు వైపు వెళ్తున్నాడు అతనితోపాటు మరో ఇద్దరు ప్రయాణికులు ఇతని వెనుక ఉన్నారు. అదేవిధంగా ఎదురుగా ఇల్లందు నుంచి కారేపల్లి వైపుగా వస్తున్నటువంటి పల్సర్ (ట్స్ 046857)బండి పై ఉన్న తేజావత్ లక్ష్మణ్ మరొక వ్యక్తి వస్తున్న క్రమంలో పరస్పరం వాహనాలు తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిపారు. రెండు వాహన ప్రమాదాలలో ఒకరు చనిపోయారు మిగిలిన నలుగురు చికిత్స పొందుతున్నారు ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు పేర్కొన్నారు.

## పంచాయితీ కార్మికుడి మృతి

*తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త*
తల్లాడ మండల సీకే న్యూస్ రిపోర్టర్ కొత్తపల్లి విజయ్ తండ్రి కొత్తపల్లి సుందరయ్య (59) శుక్రవారం ఆకస్మిక మృతిచెందారు. ఉదయం గుండెపోటు రావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సుందరయ్య తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ పంచాయితీ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. సుందరయ్య మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. పలువురు సంతాపం ప్రకటించారు.



## మాజీ ప్రధానికి బార్ ఘన నివాళి...

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*
దేశానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదుల అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల మోనం పాటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి దిశగా కొత్త పుంతలు తొక్కించిన నాయకుడని, ఆయన సేవలు భారత దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె. పుల్లయ్య, సింగు ఉపేందర్, మునిగడప వెంకటేశ్వర్లు, కె.వి. శేషవతారం, మారపాక రమేష్ తదితరులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.ఆర్. రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవి, ఎం.డి. సాదిక్ పాషా, నల్లమల్ల ప్రతిభ, ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

- ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం
- హైదరాబాద్, కేరళ, ములుగులో 11 మంది సభ్యులు పర్యటన
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:

పూర్తి ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పర్యాటకరంగా పూర్తి అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చెప్పారు. ఇందులో భాగంగా





పర్యాటక రంగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో వారు అనుసరిస్తున్న పద్దతులు, ఏ విధంగా పర్యాటక రంగంలో ముందున్నారనే విషయాలను అధ్యయనం చేసి జిల్లాలో పర్యాటక రంగాన్ని ఎలా డెవలప్ చేయాలనే విషయాలపై అధ్యయనం చేసేందుకు 11 మందితో కూడిన బృందాన్ని పంపించడం జరిగిందన్నారు. వారు ములుగు అటవీ ప్రాంతంతో పాటు హైదరాబాద్, కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు. ములుగు అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనతో పాటు, హైదరాబాద్‌లోని 'వీ లీవ్ ఇన్ బాంబు నైన్, ఐకీయ' సందర్శన, కేరళ రాష్ట్రం వయానాడ్ జిల్లాలోని ఊరవు వెదురు శిక్షణ కేంద్రం సందర్శిస్తారనర్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని ప్రత్యేకమైన పర్యటక ప్రాంతాలు, ఇక్కడ గిరిజనుల సాంస్క ృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేసి పర్యాటక రంగంగా అభివృద్ధి పరచాలని ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలో భద్రాచలం ఐటిడిఏ పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న గిరిజన మ్యూజియం, గోదావరి ఘాట్ వద్ద రివర్ సైడ్ క్యాంపెనింగ్, బుజ్జి గుప్ప గిరిజన గృహాల సందర్శన , బెండలంపాడు, తుమ్మలచెరువు, పూబెల్లి లో పర్యాటక రంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్న నేపథ్యంలో అధికారులకు, ఆయా గ్రామ సభ్యులకు



పర్యాటకరంగా అభివృద్ధికి చేపట్టాల్సి న పనులు, అవలంబించాల్సి న పద్ధతులు పై మరింత అవగాహన పెంపొందించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో తయారయ్యే ప్రత్యేక వస్తువులు, తయ్యారి పద్ధతులు, వంటకాలు తయారీలో అవలంబించే పద్ధతులు తెలుసుకొని తద్వారా జిల్లాలో ఆ పద్ధతులు ఉపయోగించి జిల్లా ప్రత్యేకమైన వంటకాలను మరింత నాణ్యత మరియు రుచిగా పర్యాటకులకు అందించేదుకు వీలుగా ఉండనుంది. దీంతో జిల్లా నుండి కొంతమంది సభ్యులను వివిధ ప్రాంతాలకు పంపడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం బొజ్జిగుప్ప, బెండలంపాడు, భద్రాచలం, పూబెల్లి గ్రామ సభ్యులు, సిబ్బంది తో కూడిన 25 సభ్యుల బృందాన్ని ములుగు జిల్లాలోని పసర అటవీ ప్రాంతంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ సందర్శనకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా అక్కడ ఉన్నటువంటి గుడారాలు, సహజ సిద్ధంగా కర్రలతో ఏర్పాటు చేసిన పందిళ్లు, మంచెలు, క్రీడా మైదానాలను బృంద సభ్యులు పరిశీలించారు. సభ్యులు తమ



గ్రామాల్లో కూడా ఇటువంటి ఏర్పాటు చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచటానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా బృంద సభ్యులకు అధునాతన వెదురు తో తయారయ్యే కళాకృతుల తయారీ విధానం, వివిధ రకాల వెదురు, వాటిని కట్ చేసే విధానం, కళాకృతుల తయారీ విధానం, ట్రీట్మెంట్, వివిధ రకాల



వెదురు ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఫినిషింగ్ మరియు మార్కెటింగ్ విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

జూలూరుపాడు, - ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, వేల్పుల నరసింహారావులు మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ 2 సెప్టెంబర్ 26న పాకిస్తాన్లోని పంజాబ్లో జన్మించారని, 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్, 5 పర్యాయాలు



రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, 1987లో పద్మ విభూషణ్ అందుకున్నారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ 1991 నుండి 96 వరకు ఆర్థిక మంత్రిగా సేవలు, ఐదుసార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం, 13వ భారత ప్రధానిగా మన్మోహన్ సేవలు, 1982 నుండి 85 వరకు ఆర్బిఐ గవర్నర్‌గా పనిచేసిన మన్మోహన్ ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా యూజీసీ చైర్మన్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆర్థిక సంస్కరణ వేత్త మన్మోహన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి మధుసూదన్ రావు, రామ్‌శెట్టి నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, దేవరకొండ కిరణ్, మాడుగుల నాగరాజు, నరసింహారావు, కొమ్మిని నాగేశ్వరరావు, పత్తిపాటి మోహన్, దినేష్, గోపి, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

పాల్వంచ, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్స వాలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం



మంగళవాయిద్యాలతో పవిత్రములను తీసుకొని యాగశాల నుంచి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణ గావించారు. అమ్మవారి మూలమూర్తికి, ఉత్సవ మూర్తులకు, ఇతర మూర్తులకు పవిత్రధారణతో పవిత్రోత్స వాలు



ముగించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యతంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకం అవనతం





కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:

ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సిఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐడీవోసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల జిల్లా కలెక్టర్ సంతాపం తెలియజేశారు. దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దానికి ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు .

## లక్ష్మీ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు

జూలూరుపాడు, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మీ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి పట్ల చింతిస్తూ గిరిబాబు, కుటుంభ సభ్యులకు మాజీ మంత్రి హరీష్‌రావు ఫోన్‌లో పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. లక్ష్మీ మృతి చెందారన్న సమాచారంతో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, పలువురు నాయకుల ద్వారా గిరిబాబును పరామర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

## మానసిక ప్రశాంతతకు యోగ చక్కటి మార్గం





చంద్రుగొండ ప్రభాతవార్త

మానసిక ప్రశాంతతకు, శారీరక రుగ్మతలకు యోగ చక్కటి పరిష్కార మార్గమని కొత్తగూడెం హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ శ్రీరామచంద్ర మిషన్ కో ఆర్డినేటర్ రమాదేవి అన్నారు. శుక్రవారం జడ్పీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ యోగ మహోత్స వంలో యోగా ద్వారా కలిగే ఉపయోగాలను వివరించారు. ముందుగా యోగాసనాలు వేయించారు. ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు జరిగే యోగ మహోత్స వాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిద్రలేమి షుగర్ గుండె సమస్యలు కోపం బిపి వీటన్నిటిని దూరం చేసుకునే సులువైన మార్గం యోగా ద్వారానే సాధ్యమన్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సంకల్ప సిద్ధి ఆత్మవిశ్వాసం ఆత్మ ధైర్యం మానసిక ప్రశాంతతకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించేందుకు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల వెంకటరెడ్డి ధారా వెంకటేశ్వర్లు, ట్రైనర్స్ సత్యనారాయణ శివరాణి వాలంటీర్లు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించారు

**- రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్‌సింగ్ పాత్ర కీలకం**

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ**



*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సతయ్యనారాయణ (చిన్ని)అన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి త్రీ టౌన్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆనాడు (యు.పి.ఎ ) కుటమి లో భారతదేశ ప్రధాన మంత్రి గా ఉండీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కళను సుసాధ్యం చేసిన మన్మోహన్ సింగ్ ని చిరకాలం గుర్తుంచుకుంటుందన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్‌ని తన గౌరవప్రదమైన ప్రవర్తన, ప్రజా సేవపట్ల నిబద్ధత, ప్రగాఢ జ్ఞానం, వినయం కోసం చరిత్ర ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. అతను ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం, ప్రతి భారతీయుడి జీవితాలను ఉద్ధరించడానికి అంకితభావం యొక్క వారసత్వాన్ని అందించారన్నారు. సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట సాంకేతిక నిపుణుడిగా, తరువాత భారతదేశ ప్రధానమంత్రిగా పదవీకాలం గుర్తుండిపోతుంది. తన నిశ్శబ్దమైన దృఢమైన నాయకత్వానికి పేరుగాంచిన, అతను సూత్రప్రాయమైన వ్యక్తి, అతను శ్రద్ధ, ఆందోళన, అన్నింటికంటే దేశ సంక్షేమం తప్ప దేనికీ స్థిరమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, శ్రీరాములు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతికి ఎమ్మెల్యే కూనంనేని సంతాపం

*కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించిన

# మహోన్నత నేత మన్మోహన్ సింగ్

**- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల**

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ 14వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి, దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నో పురస్కారాలు అందుకున్న మన్మోహన్‌సింగ్ గురువారం రాత్రి మరణించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. మన్మోహన్ చిత్రపటానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990వ దశకంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ ఇన్ని ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100 రోజులు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థిక మంత్రిగా, ప్రణాళికా సంఘం ఛైర్మన్‌గా, ఆర్‌బీఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు అందించారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయపడాలని కొత్వాల అన్నారు. ఈ



సమావేశంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ ఛైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్ రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కందుకూరి రాము, చాంద్ పాషా, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, బీ మధు, గంధం నర్సింహారావు, జాలే కరుణాకర్ రెడ్డి, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, ఖీరీ బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు, గుగులోత్ బాలు, భూక్యా రాములు, జర్పుల లింగ్యా నాయక్, కటుకూరి శేఖర్, అజారుద్దీన్, దేవా, గంగపురి శేఖర్, జక్కుల రాము, నగేష్, మరి వెంకన్న, అజిత్, భగ్య, తీ మధు, పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## మన్మోహన్ సింగ్ మృతికి తూము చౌదరి సంతాపం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



భారతదేశ మాజీ ప్రధాని, మాజీ ఆర్‌బీఐ గవర్నర్, గొప్ప ఆర్థిక సంస్కర్త, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు డాక్టర్ మన్మోహన్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మంత్రి పొంగులేటి అనుచరుడు తూము చౌదరి సంతాపం తెలిపారు. హుటాహుటిన ఢిల్లీలోని టెన్‌జన్‌పత్‌కి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి...

**- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి...**



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*

నేడు, రేపు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె జరుగుతున్న నేపథ్యంలో లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ వర్కర్ల నిరసన దీక్షను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, పారిశుద్ధం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లుగా, ఆఫీసు నిర్వహణ తదితర కేటగిరిలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని జీవో నెంబర్ 51 ని సవరించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రగల్బాలు పలికిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దిగే వరకు పోరాటం చేసిన చరిత్ర కాంట్రాక్టు కార్మికులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలన్నారు. వారు చేస్తున్న పని ఆధారంగా పర్మనెంట్ చేసి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, గ్రామపంచాయతీ కార్మికులు రాంబాబు, ఏసోబు, ప్రదీప్, సుబ్బారావు, ఆదిలక్ష్మీ, లాల్ సింగ్ ,నరేష్, మోహన్, బొల్లెం నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ మృతికి వైరా ఎమ్మెల్యే సంతాపం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:*



మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి అందించిన సేవలను కొనియాడారు. తన సానుకూల ఆలోచనలతో, ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ పాత్ర అనన్యమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మరణం దేశానికి తీరని లోటు

### - దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, రజాక్



రుద్రంపూర్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)మరణం దేశానికి తీరని లోటని, గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోవడం చాలా బాధాకరమని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు, మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రగతివనం ఆవరణలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ... ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, కే. నటరాజ్, గోపు కుమారస్వామి, డి.శంకర్ బాబు, సిహెచ్.సాగర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవీర ఐమంత్స్, పోశం శ్రీనివాస్, ఎం,కొమురయ్య , నాయకులు శ్రీమన్నారాయణ, బి. గోపాల్, లెనిన్ బాబు, గజ్జి శ్రీనివాస్, మంగ రమేష్, క్రాంతి కుమార్, డి శ్రీనివాస్, కే కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, టి రమేష్, సీతారాం, సిహెచ్ నరేష్, దాసరి రవీందర్, మహమూద్, రెడ్డి బ్రదర్స్, రెహమాన్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు

# సకాలంలో సీఎంపీఎఫ్ సెటిల్‌మెంట్

### సీఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మ

### - జీఎం కార్యాలయంలో సీఎంపీఎఫ్ ట్రైపార్ట్రైట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం



రుద్రంపూర్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్‌ను కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. సీఎంపీఎఫ్ కమిషనర్ ఎం. కనకమ్మ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ... సీఎంపిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్‌లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని, ఏరియాలో ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన మరియు పరిష్కార మార్గాలు తెలుస్తాయని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సీఎంపిఎఫ్ క్లెయిమ్ ను సి కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారి వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు. అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి నామికి పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అదికారి చిరంజీవి, సీఎంపిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామచంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే.దేవదాస్, విజయ సందీప్, జి. సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మోనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టంట్ వి.వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్ మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్, డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతిని అరికట్టడంలో ఎటువంటి సవాళ్లు అయినా ధైర్యంగా ముందుకెళ్లాలి

### - సమీక్షా సమావేశంలో సీఎండీ బలరాం



కొత్తగూడెం, డిసెంబర్ 27 - ప్రభాతవార్త: అవినీతిని అరికట్టడంలో ఎటువంటి సవాళ్ళు ఎదురైన ధైర్యముగా ముందుకు వెళ్లాలని దీనికొరకు యజమాన్యం యొక్క పూర్తి సహకారం ఉంటుందని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయము కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సింగరేణి సంస్థ విజిలెన్స్ అధికారులతో విజిలెన్స్ డిపార్ట్మెంట్ కార్యకలాపాలపై ఆయన సమీక్షించారు. ఈ సంధర్భముగా సీఎండీ విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ... సింగరేణి లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంస్థకు వెన్నుముక అని, సంస్థ యొక్క ఆస్తులను పరిరక్షించటంలో, అవినీతి అక్రమాలు అరికట్టడం లో మరియు సంస్థ యొక్క నిధులు ధుర్వినియోగం కాకుండా చూడటం లో ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు. మాయమాటలు చెప్పి మెడికల్ బోర్డ్ లో అన్ ఫిట్ చేయిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఇటువంటి దందా లో పాల్గొనేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ చేపట్టవలసిన పలు కార్యక్రమాలపై దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, విజిలెన్స్ అధికారులు డి.వీరయ్య, జి,రాంచందర్, పివిఎస్ శాస్త్రి, కే.రామ కృష్ణ, బి.సమ్మయ్య, ఎండి.హాషిం పాషా పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

### మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

## ఆర్థిక సహాయం పంపిణీ



బోనకల్. ప్రభాతవార్త,, మండల పరిధిలో గల చిన్నబిరవల్లి గ్రామపంచాయతీ నందు తొర్లపాటి ఏసు ఆకస్మికంగా గుండెపోటుతో ఈ నెల 14వ తారీఖున మృతి చెందాడు అట్టి కుటుంబ సభ్యులకు ఓదార్పునిస్తూ ఆర్థిక సహకారాన్ని ఇచ్చిన మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్ 5000 గ్రామ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మరసకట్ల సంజీవరావు 3000 మొత్తం ఎనిమిది వేల రూపాయలను చిన్నబిరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. తోర్లపాటి ఏసు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అభిప్రాయపడింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మరసకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు కోటపర్తి సతీష్, దిరిపురపు సత్యనారాయణ, లింగాల అంజి, గడ్డం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు ముళ్ళపాటి అబ్రహం, గుజ్జు సురేష్, పాగి శాంతయ్య, సోమ ఏసు, తొర్లపాటి మోషే, తోటమాల రవి, కాంగ్రెస్ కార్యకర్తలు బెజ్జం రాజు, ఖమ్మం శ్రీను, ఖమ్మం ప్రసాద్, యాదాల సుందర్రావు, మర్సకట్ల మోక్ష నందం, మర్సకట్ల పుల్లయ్య, అఖిలపక్ష కార్యకర్తలు కొప్పుల వెంకటరత్నం, మర్సకట్లసుధాకర్ పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 27 - ప్రభాతవార్త:



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, పది సంవత్సరాల పాటు దేశ ప్రధానిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థంగా నిర్వహించారని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ అన్నివిదాల అర్హుడని, ఆధునిక భారత ఆర్థిక రూపశిల్పిగా కొనియాడారు. ఆయన మృతి పట్ల నూకల రంగారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేఎస్‌పీ రోడ్డులోని కాంగ్రెస్ పట్టణ కార్యాలయం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు జలీల్, కాల్వ భాస్కర్, చింతా నాగరాజు, పేటేటి నరసింహ రావు, బానోత్ రాము నాయక్, కొమర్రాజు విజయ్, ఓలపల్లి రాంబాబు, శనగ రాంచందర్, సాంబయ్య, ఎస్టీ సెల్ నాయకులు బట్టు మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, సుమన్ నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్, ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇజ్జగాని రవి గౌడ్, సమ్మెట అప్పారావు, నల్లమల సత్యం, ఆరుద్ర సత్యనారాయణ, శనగ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.




## కళాకారుడు రవి ప్రసాద్ కు సన్మానం

*బూర్గంపహాడ్, డిసెంబర్ 27,(ప్రభాతవార్త):*



బూర్గంపహాడ్ లో అంబేద్కర్ కాలనీకి చెందిన కళాకారుడు తోకల రవి ప్రసా ద్ ను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మా నించి, సత్కరించి అవార్డును అందజేశారు. శుక్ర వారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఐదు జి ల్లాల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్న కళాకారులకు సన్మానించి అవార్డు ప్రకటిం చారు.మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా తోకల రవి ప్రసాద్ ను సన్మా నించి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఖమ్మం, కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలకు చెందిన ఉత్తమ ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అవార్డు సన్మాన గ్రహీత తోకల రవి ప్రసాద్ మాట్లాడుతూ తనను గుర్తించి సన్మానించి అవార్డు అందజేసి న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. బూ ర్గంపాడు కళాకారుడు రవి ప్రసాద్ ను సన్మా నించి అవార్డు అందజేయడం పట్ల పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త ):*



భారతదేశ మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేరువేరుగా మాజీ ప్రధాని మన్మోహ న్‌సింగ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ... గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిగా పలు సంస్కరణలు తీసుకువచ్చారని, 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా దేశప్రగతికి పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారని ఆయన మరణం దేశానికి తీరని లోటని వారు తెలిపారు. వేరువేరుగా జరిపిన ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, కనుబుద్ది దేవా, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, జీరి సత్యనారాయణరెడ్డి, శిరపు అప్పలరెడ్డి, బైరెడ్డి సీతారామారావు, తెల్లం హరికృష్ణ, నటరాజ స్వామి, కారం నవీన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు........!

**-ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా అభివృద్ధి శూన్యం**

**-ఐదు పంచాయతీలు కలపడంతో పాటు కరకట్ట పునర్మాణం చేపట్టాలి**

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని సిపిఐ (ఎం) జిల్లా మూడో మహాసభ తీర్మానం చేసిందని జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి భద్రాచలం పర్యటనకు వచ్చిన మచ్చ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు...ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యమని ధ్వజమెత్తారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పేరుతో



ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఉపయోగం మాత్రం శూన్యంగా ఉందని సంవత్సరకాల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా జిల్లా పరిస్థితి తయారైందని ఆరోపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలలో హడావుడి తప్ప అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని, భద్రాచల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్ రూములు నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ సర్వే అందరికీ అందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మాటే కనపడటం లేదని అన్నారు.రామాలయ అభివృద్ధితోపాటు కరకట్టను పునర్నించాలని,పర్యాటక కేంద్రంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ అభివృద్ధితో నిర్వాసితులవుతున్న స్థానికులకు నష్టపరిహారాన్ని అందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూపించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు పొడవు పెంచడంతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడాలనీ. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో తీసుకొస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఐదు పంచాయతీలను తిరిగి తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకు రావాలని అన్నారు.

**-అమరవీరుల త్యాగస్ఫూర్తితో జిల్లా కార్యదర్శి బాధ్యతలు**

ఉద్యమాలలో ఏ స్థాయికి ఎదిగిన భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని,ఈ ప్రాంత అమరవీరుల త్యాగస్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాధితులను స్వీకరించానని మచ్చా ఉద్ఘాటించారు. అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడో మహాసభలో కార్యదర్శి తోపాటు నూతన కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొని బృహత్తర బాధ్యతను మాపై మహాసభ పెట్టిందన్న విషయాన్ని మర్చిపోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మరో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మీ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వాల లక్ష్యం

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో లక్ష్యంగా నిర్ణయించుకుని కృషి చేస్తున్నాయని దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పుల్లారెడ్డి తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం "శివిర్"లో భాగంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని మంగువాయిబాడువా సబ్‌సెంటర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని బైరాగులపాడు గ్రామం వద్ద సబ్‌సెంటర్ గ్రామాల ప్రజలకు క్షయ వ్యాధి నిర్మూలనపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ ... దేశవ్యాప్తంగా క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347



జిల్లాలను ప్రభుత్వం ఎంపిక చేసిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని 9 జిల్లాలు ఉన్నాయని, వాటిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఒకటని, అందుకు క్షయ వ్యాధిని నిర్మూలన చేసేందుకు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి సాంపిల్ సేకరణ నిర్వహించారు. 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తెమడలో రక్తం పడడం, మెడ చుట్టూ, సంకలో, గజ్జలలో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్న వారు మరియు గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు, వారి కుటుంబసభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకుని తద్వారా మరణాన్ని నివారించుకోవచ్చునని ఆయన తెలిపారు. దీంతో క్షయ వ్యాధి వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గే వరకు నిరంతరం సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహారం నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000లు ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందని ఆయన తెలిపారు. టీ.బీ అనుమానితులు అయిన 41 మందికి పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా అక్కడే ఎక్స్‌రే తీసారు. 33 మందికి తెమడ శాంపిల్స్‌ను సేకరించి ట్రూనాట్ టెస్టింగ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌యం కో.ఆర్డినేటర్ సోమయ్య, ఎస్పీఎస్ రాజు, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, పలువురు వైద్యఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన సీఆర్‌టీల సమ్మె

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా 280 మంది ఆధ్వర్యంలో ఐటీడీఏ భద్రాచలం ఎదురుగా నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ముందుగా మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించడంతో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమ్మెకు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, తుడుందబ్బా జాతీయ కన్వీనర్ రమణ, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్, గిరిజన ఆదివాసుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వాసం రామకృష్ణ, జేఏసీ నాయకులు హరి, తుడుం దెబ్బ విద్యార్థి నాయకులు ప్రకాష్, మరియు బోర్ బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ నాయక్, తుడుం దెబ్బ రాష్ట్ర వెంకటేశ్వర్లు ముక్తి, రాజు, ఆలయం కోటిలు సందర్శించి తమ మద్దతును తెలియజేశారు. సమ్మెలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పీ . శ్రీనివాస్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్ , ఐటీడీఏ ఇన్చార్జి రాజేష్, మహిళా అధ్యక్షులు , రూపా, నిర్మల, జ్యోతి,ట్రెజరీ వేంకట్,పాంచాలి, రూప్లా,జిల్లా సీనియర్ నాయకులు, వీరన్న, రవి , పాయం సుజాత, నిర్మల,సునీత, వెంకటరమణ రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, తదితరులున్నారు.




# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

**రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**

**ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి**

*ఖమ్మం, డిసెంబర్27, ప్రభాత వార్త :*

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు.ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా



పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఒ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి...

**మన్మోహన్ మహోన్నత వ్యక్తి అని కొనియాడిన నేతలు**

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థికవేత్త తన నూతన సంస్కరణలతో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మన్మోహన్ సింగ్ మృతి చెందిన సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు.మాజీ శాసనమండలి సభ్యులు కొట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ ల తో కలిసి వారు మాట్లాడుతూ ఈ దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయామని, ఇలాంటి మహోన్నత నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించిచారని పేర్కొన్నారు . ఒక సామాన్య కుటుంబం నుంచి గొప్ప ఆర్థిక వేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా ,పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా, ఈ దేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని నీ ఈ దేశం ఎప్పటికీ మరవబోదని అన్నారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ రేపటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి మూడవ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తూ ,వారం రోజులపాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కార్యనిర్వహాక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ ఎస్సీ సెల్ కిసాన్ కాంగ్రెస్ కాంగ్రెస్,మైనారిటీ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయి నా నరసింహారావు, వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ ,మిక్కిలినేని మంజులనరేందర్, జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు ఉపద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, తుమ్మలూరి లక్ష్మీ నరసింహారావు, వాసిం భాయ్, మహమూద్, దొడ్డా ప్రవీణ్,నారపొగు సుదర్శన్,దేవపొంగు సుదర్శన్, ఐ ఎన్ టి యు సి ఫజల్, తుపాకుల వెంకన్న, ,,ఫరీద్ ఖాద్రి, రమణ, భాస్కర్,దుంపల రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# హర్యాన జాతీయ సైన్స్ ఫేయిర్లో రెజొనెన్స్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 27, ప్రభాత వార్త:*

సైన్స్ ఫేయిర్లో జాతీయ స్థాయికి ఎన్నికైన స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు డి.శ్రీవల్లి, జి.గాయత్రి స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్లో తమ 'బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ను ప్రదర్శించారు. స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన హర్యాన గవర్నర్బండారు దత్తాత్రేయ ప్రత్యేకించి తెలంగాణ నుంచి ఎంపిక అయిన ఖమ్మం రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులచే నిర్మించి, ప్రదర్శించబడిన 'బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ను సందర్శించి సమాజంలోని సమస్యల పరిష్కారానికి నూతన ఆలోచనలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించి చిన్న పిల్లల సంరక్షణను దూర ప్రాంతాలలో, ఉద్యోగాలలో ఉన్న తల్లిదండ్రులు మానిటరింగ్ చేసుకునే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, సౌత్ ఇండియా లెవల్లో ప్రతిభను చూపి జాతీయ స్థాయికి ఎంపికైన తెలంగాణ విద్యార్థులు డి.శ్రీవల్లి, జి.గాయత్రి , గైడ్ టీచర్స్ బి.హరికృష్ణ , యం.జ్యోత్స్నలను అభినందించారు. ఈ సందర్భంగా ౭డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ జాతీయ సైన్స్ ఫేయిర్లో 'బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ను రూపొందించి ప్రదర్శించిన విద్యార్థి నులను అభినందించిన హర్యాన గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసారు. వారి ప్రశంస విద్యార్థులకు, యాజమాన్యానికి ఎంతో ఉత్సాహాన్ని, ప్రోత్సహాన్ని కలిగించిందని భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులను తిరుగులేని శక్తిగా సిద్ధం చేస్తూ జీవన ౭నైపుణ్యాలను పెంపొందించుటకు మంచి ప్రణాళికతో విద్యాభోదన చేస్తామని తెలియజేసి విద్యార్థినులను అభినందించి జాతీయస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు.



# ముదిరాజ్ సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరణ

*ఖమ్మం డిసెంబర్ 27, ప్రభాత వార్త:*

ఖమ్మం నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం మారబోయిన



శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం వ్యవస్థాపకులు కాశబోయిన అనంత రాములు, పతానపు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల నాగేశ్వర రావు, పిట్టల వెంకట నర్సయ్య, మత్స్య శాఖ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు రావుల హన్మంత రావు ,కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్,జర్నలిస్టు పెరబోయిన తిరుపతి రావు, ము లకలపల్లి సంఘమేశ్వరరావు,గోల్కొండ అంజయ్య,నర్ల శేషు పాల్గొన్నారు.

# తనిష్క కు గానకోకిల పురస్కారం.

*ఖమ్మం, కల్చరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ సీనియర్ జానపద కళాకారిని కొనకండ్ల తనిష్క కు శుక్రవారం ఉద్యమ గాన కోకిల పురస్కారం లభించింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవం లో, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, యుటిపిఎం సంస్థ నిర్వాహకులు మేకల చంద్రశేఖర యాదవ్, సుదర్శన్



మార్వాడి, రమేష్, చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ గాన కోకిల పురస్కారం అందుకున్న తనిష్కను జిల్లా కు చెందిన పలువురు కళాకారులు , సాహితీవేత్తలు , ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఐటిడిఏలో జాతీయ పతాకం అవనతం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందున తెలంగాణ రాష్ట్ర సి.ఎస్. శాంతి కుమారి ఆదేశానుసారం, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచనల మేరకు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తూ ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతాకాన్ని అవనతం చేయాలని ఆదేశాలు రావడం జరిగిందని ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ అన్నారు.శుక్రవారం ఉదయం ఐటీడీఏ ఆవరణలో జాతీయ పతాకాన్ని అవనతం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి 12 గంటల సమయంలో అకాల మరణం చెందడంతో తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంతాప సూచకంగా ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతకం అవనతం చేయాలని సిఎస్ ఆదేశించడంతో ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది శివానంద్, బిక్కు, భాస్కర్, పవన్, కళ్యాణ్, తులసి, సూర్యకాంతం, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రముఖ ఆర్థిక మేధావి మన్మోహన్‌సింగ్

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 :*



ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన ప్రముఖ ఆర్థిక మేధావి, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరనిలోటని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో నిర్వహించిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాపసభలో పాల్గొని మాట్లాడారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పనిచేయడం వంటివి ఆయనను చూసి నేర్చుకోవాలని అన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని, ఆయనను రాష్ట్రప్రజలు ఎప్పటికీ మరువబోరని పేర్కొన్నారు. తొలుత మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 :*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీవర్కర్లు నిర్వహిస్తున్న టోకెన్‌సమ్మెలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. కనీసవేతనం రూ.26వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదలచేయాలన్నారు. సపరేటుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాల కోసం గ్రాంటు ఏర్పాటుచేయాలని, ప్రమాదభీమా, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్నిసమస్యలను పరిష్కరించ కుంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్, నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, రంగా, సదానందం, రాములు, రాజు, నర్సింహారావు, పాల్గొన్నారు.

## ఆరు నెలల వేతనాలు చెల్లించాలి

**- 104సిబ్బంది నిరసన**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 :*

ఆరు నెలలుగా 104సిబ్బందికి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మణుగూరు 104సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెలా సక్రమంగా వేతనాలు అందక కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ప్రతినెలా వేతనాలు ఇచ్చేవిధంగా చూడాలని అధికారులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో 104సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

**- సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్‌యూనియన్(ఐఎన్‌టీయూసీ) అధ్యక్షులు వెలగపల్లి జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 27 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యమని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్‌యూనియన్(ఐఎన్‌టీయూసీ) మణుగూరు ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శుక్రవారం సివిల్-2లో నిర్వహించిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఎక్కడాలేని విధంగా సింగరేణి సంస్థ కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు ప్రోత్సాహకంగా అందజేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకుంటూ లాభాలబాటలో నడిపించేందుకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. వేతనాలు పెంచేందుకు మినిమం వేజ్‌బోర్డు కమిటీచైర్మన్ జనక్‌ప్రసాద్ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతికార్మికుడు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం కలిగిఉండాలని, వారి కష్టసుఖాలలో భాగస్వాములవుతామని అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ నాయకులు వీరభద్రం, శ్రీను, సువార్త, లక్ష్మణ్, వసంత తదితరులు పాల్గొన్నారు.

**- పెండింగ్‌వేతనాలు చెల్లించాలి**

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సో ర్సింగ్ లేబర్‌యూనియన(ఐఎన్‌టీయూసీ) మణుగూరు ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శుక్రవారం పంచాయతీ కార్మికుల టోకెన్‌సమ్మె శిబిరాన్ని సందర్శించి తమ యూనియన్ మద్దతును తెలిపారు. 4నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, స్థానిక అధికారులు స్పందించి వెంటనే వేతనాలు ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టియూసీఐ జిల్లా అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి.**

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 27.*



గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టియూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధు సుధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల మండల కార్యాలయం ఎదురుగా గ్రామ పంచాయతీ కార్మికుల తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మెలో అయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న టోకెన్ సమ్మెతో నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటి వరకు సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. అదేవిదంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీలో గల సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల ప్రకారం తమ డిమాండ్ లను నెరవేర్చలాంటూ టోకెన్ సమ్మె లో పంచాయతీ కార్మికులు పాల్గొనడంతో గ్రామాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు స్తంభించనున్నాయి. కార్యక్రమంలో మండల పరిధిలోని పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*అశ్వాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త.*

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అన్నారు. శుక్రవారం మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు, మాజీ ఎంపిటిసి కమటం నరేష్ మాట్లాడుతూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ భారతదేశానికి రెండు పర్యాయాలు ప్రధానిగా సేవలంది నఆయన ఆర్థికమంత్రిగా, ఆర్థికమంత్రిత్వశాఖ ప్రధాన సలహాదారుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నతస్థాయి బాధ్యతలు నిర్వహించి దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణలను, సేవలనందించి గతరాత్రి దివికేగిన మహనీయుని పవిత్రాత్మకు శాంతిచేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండబత్తుల ఉపేందర్,కొప్పుల శ్రీనివాసరెడ్డి,తోట నాగయ్య, నర్సయ్య,రమణారెడ్డి, చెన్నూరి వీరభద్రం, కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి,గంగారెడ్డి,గొడుగు వెంకన్న, శ్రీనివాసరెడ్డి,తిప్పారెడ్డి రామిరెడ్డి,బద్దం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పార్టీకి తీరానిలోటు

**ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 27.*



భారతదేశ మాజీ ప్రధానమంత్రి,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మన్మోహన్ సింగ్ మృతి దేశానికి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జ్వరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధి కోసం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ఆర్థిక రంగంలో దేశాన్ని అగ్రగామిలో ఉంచడంలో అయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.అలాంటి మహనీయుని కోల్పోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు,పార్టీ సీనియర్ నాయకులు గీద సాయిబాబు,గొంది రాధ,మాజీ సర్పంచ్ బొగ్గం నాగమణి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి,కొండేరు పుల్లయ్య,యువజన నాయకులు అచ్చా నవీన్,మాటూరి ప్రవీణ్,బోడ లక్ష్మణ్ రావ్, సతీష్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి విరాళం

*అశ్వాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భారజల కర్మాగార ఉద్యోగి పాము శ్రీకాంత్ తన సహచర ఉద్యోగుల వద్ద 13,220 రూపాయలు విరాళాలు సేకరించి శుక్రవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి, ఎడ్ల ప్రతాపరెడ్డి, కందాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పెగల్లపాడు పంచాయతీ తూర్పు గూడెం గ్రామంలో నవ దంపతులు బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాటోత్ నరేష్, సింధూరల వివాహ వేడుకలో పాల్గొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర వరప్రసాద్, బోడా బాలు, బాలాజీ, బానోత్ కిషన్, భాను రవీందర్, బాలకృష్ణ, రాజు, తావూరియా, పూల్ సింగ్, ఇర్పా లక్ష్మీనారాయణ, భూక్య కృష్ణ శ్రీను, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



**ఇల్లందు టౌన్, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ శంకర్, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఏ. నబి, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధనకై కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం ఇల్లందు మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ సంపూర్ణంగా సమ్మెలో పాల్గొని ఎండిఓ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు హామీలిచ్చి నేడు విస్మరించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బంధం నాగయ్య, తాళ్లూరి కృష్ణ, రామిశెట్టి నరసింహారావు, నజీర్ అహ్మద్, బి. లక్ష్మణ్, ఆర్. మోహన్ రావు, ఆర్. కె, కిరణ్, బి. కిషోర్, బి. తిరుపతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## జిఎంకు సన్మానం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందుకు కొత్తగా వచ్చినటువంటి సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు మొదటిసారి ఇల్లందు ప్రాంతానికి ఒక ఆదివాసి గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఈసం కృష్ణయ్య గారు జిఎం గా ఉన్నతస్థాయి ఉద్యోగంలో రావడం చాలా సంతోషంగా ఉందని ఆదివాసి ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి ఈ ప్రాంత సింగరేణిని ఎంతో అభివృద్ధి పథంలో నడపాలని నిరుద్యోగ యువతీ యువకులకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని కోడడం జరిగింది.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



**.టేకులపల్లి, ప్రభాతవార్త:**

భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని, ఆయనకు మరణం లేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు....ఆర్థిక వేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక సేవలందించారని కొనియాడారు. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో తన ఆలోచనా విధానంతో అనేక సంస్కరణలు చేపట్టి దేశాన్ని కాపాడారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించి రెండుసార్లు భారత ప్రధాని అయ్యారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన మృతి దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల అధ్యక్షుడు దేవా నాయక్ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, బండ శ్రీను, లక్ష్మయ్య, సంజయ్, సర్దార్, శివ, ఉండేటి ప్రసాద్, భానోత్ రవి, బద్రు, చందర్ సింగ్ నాగేశ్వరరావు, నరసయ్య, వెంకన్న, కృష్ణార్జున రావు, హనుమంతు, శివాజీ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ జయప్రదం చేయండి..



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీలుగా ఈరోజు వరకు కొనసాగాయని నేటి నుండి సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా ఒకే పార్టీగా అవతరించబోతుందని, రెండు పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ ,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, అన్నారు. రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభ నేడు సుందరయ్య విజ్ఞాన భవన్లో జరుగుతున్న సందర్భంగా ఆ సభను జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ...ఈ యొక్క సభను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు 2013లో నిర్మాణ సమస్యలతో విడిపోయాయని దీనితో ప్రజలకు .ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టం జరిగిందని కావున తిరిగి రెండు పార్టీలు ఒకే పార్టీకి అవతరించడం ప్రజా ఉద్యమాలకు ఉపయోగకరమని ప్రజా ఉద్యమం బలపడుతుందని ఆశాభవ వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, నర్సింగ్, మంచా , పాల్గొన్నారు.

## కూరగాయల విక్రయదారులతో సమావేశం..

**ఇల్లందు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**


మున్సిపాలిటీ పరిధిలో కూరగాయలు విక్రయిస్తున్న వారితో నేడు ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని మోడల్ మార్కెట్లో గదుల కేటాయింపుకు సంబంధించి చర్చ ఉంటుందని, ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరై పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘన నివాళి..

**ఇల్లందు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**




ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా అనేక పదవులు చేపట్టి దేశానికి వందలాది సేవలందించిన మహానుభావుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చాయన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా దేశంలోని లక్షలాది మంది పేదలకు ఉపాధి చూపించాడన్నారు. ఆర్టిఏ చట్టం ద్వారా సమాచార విప్లవానికి నాంది పలికిన గొప్ప వ్యక్తి అన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ఎన్నటికీ మరువలేనివన్నారు. రాజా నీతిజ్ఞుడిని, ఆర్థిక వేత్తను దేశం కోల్పోయిందని ఆయన ఆవేద వ్యక్తం చేశాడు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అనసూర్య, నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, జీవి భద్రం తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో కెన్ టోకెన్ సమ్మె నిర్వహించారు .టోకెన్ సమ్మె లో పాల్గొన్న కార్మికులు శుక్రవారం టేకులపల్లి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ఈసం మహేష్ లు మాట్లాడుతూ.... రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు రేపు నిర్వహించే టోకెన్ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని కానీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఇంకా తదితర డిమాండ్లతో జరుగుతున్న టోకెన్ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో నిరవధిక సమ్మెకు రాష్ట్ర జేఏసీ నిర్ణయం చేయబోతుందని వారు అన్నారు. కావున గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ గ్రామాలను పరిశుభ్రపరుస్తూ చాలి చాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని అన్నారు . టోకెన్ సమ్మెకు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు )నాయకులు అన్నాజీ, నాను, జినకా ప్రసాద్, నాగేశ్వరరావు .బాబు .ప్రశాంత్, నాగేందర్ చారి, లక్ష్మయ్య ,అశోక్ ,పాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడికి సన్మానం



*దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

ఇటీవల నూతనంగా ఎన్నికైన గౌడ సంక్షేమ సంఘ దమ్మపేట మండల అధ్యక్షున్ని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా దమ్మపేట మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ అయిన పానుగంటి సత్యం కుమారుడు పానుగంటి లక్ష్మణ్‌గౌడ్‌ని ఎన్నుకున్నారు. దీంతో క్లబ్ సభ్యులు స్థానిక పిఎన్‌జి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, ప్రెస్‌క్లబ్ ప్రచార కార్యదర్శి అయిన పానుగంటి లక్ష్మణ్ గౌడ్‌ను కలిసి అభినందించి తమ కమిటీ సభ్యున్ని సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ తనకోసం విచ్చేసి సన్మానించిన ప్రెస్‌క్లబ్ సమన్వయ కమిటి సభ్యులు అడపా లచ్చయ్య దొర, రావు శ్రీధర్, పిట్టల రాంబాబు, గౌరవ అధ్యక్షులు చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి, చైర్మన్ అక్కం సత్యనారాయణ, వైస్ చైర్మన్ వినోద్‌కుమార్, సెక్రటరీ తోట మల్లేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గట్ల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక సభ్యులు గాజుబోయిన శ్రీనివాసరావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు సేవ చేస్తూ వారి ప్రేమాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు.

## జక్కంపూడి చంద్రమ్మ మృతి





*కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు సతీమణి చంద్రమ్మ (49) శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. చంద్రమ్మ మృతదేహంపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, షేక్ ఫత్తే మహమ్మద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రమ్మ మృతి తీరనిలోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అంబడిపూడి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు దుండిగల శబరినాథ్, బానోత్ నర్సింహా నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.అనురాధ, నాగండ్ల జగ్గయ్య, జన్నారపు లింగయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, అంబటిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టెండర్ కమ్ బహిరంగ వేలం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్-1, ఎల్ -1 వేలము హక్కులను నేడు ఉదయం దేవాదాయ ధార్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో గట్టుపైన మహామండపం నందు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా హెచ్-1 వేలము హక్కులకు బహిరంగ వేలం సీల్డు టెండర్లు, ఎల ె-1 హక్కులకు కేవలం సల్డు టెండర్లు మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లలో పాల్గొనుటకు ఆసక్తి కలవారు కార్యాలయంలో సంప్రదించాలని, టెండర్లను బాక్సులో నిక్షిప్తం చేసిన రోజునే సాయంత్రం తెరుస్తామని అన్నారు.

## నారాయణపురంలో ధాన్యం రైతుల ఆందోళన



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు కావస్తున్నా కొనడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే అదునుగా తీసుకొని దళారీలు రైతుల ధాన్యంను ప్రైవేట్ దళారులు వచ్చి తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు ఆవేదనకు గురౌతున్నారు. రైతులు ఆందోళన విషయాన్ని తెలుసుకున్న తహశీల్దార్ స్పందించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను కొనుగోలు కేంద్రానికి పంపించగా వారు రైతులతో మాట్లాడారు. ఇబ్బందులు లేకుండా చూస్తామని, ప్రభుత్వం ఇచ్చే బోనస్‌ను రైతులందరూ వినియోగించుకోవాలని దళారులకు అమ్మవద్దని తెలిపారు. నారాయణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారులు ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మాజీ ప్రధానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. గురువారం రాత్రి మన్మోహన్ సింగ్ మరణించిన నేపథ్యంలో పట్టణంలోని ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారత దేశ మేధావి అని, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడని, మనదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రదేశంగా నిలబెట్టారని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, మోహన్, ప్రతాప్, రమేష్, బూసి పాండురంగారావు, రమేష్, శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అంకంపాలెం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నేపథ్యంలో రైతులకు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## దేశాభివృద్ధికి కృషి చేసిన మహానాయకుడు మన్మోహన్ సింగ్

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

క్లిష్ట సమయాల్లో దేశ ఆర్థిక స్థితిని గాడిలో పెట్టి దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహానాయకుని మృతి దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. ఆయన హఠాన్మరణం చెందడం ఎంతో బాధాకరమని వారు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి ఆయన అనుసరించిన మార్గం ప్రతి రాజకీయ నాయకునికి అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజి ఎంపిటిసిలే పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు భిక్షపతి, రేగట్టె నవీన్ రెడ్డి, శివ, గొలుసుల చందు, విజయ్ సింహ, నాగరాజు, చల్లా సతీష్ కుమార్, కోటయ్య, జికె, శివ, భిక్షపతి, సంపత్, మాదాసు నరసింహ, శేఖర్ రెడ్డి, చందు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## భారత మాజీ ప్రధానికి ఘన నివాళి

*దమ్మపేట ,ఏజెన్సీ ,డిసెంబర్ 27 ప్రభాతవార్త*

:భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి తెలంగాణ రాష్ట్ర ఆయిలు ఫెడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ , రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో నాచారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని ఆయన గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమగ్రమైన ఆర్థిక సంస్కరణలు, ఆహార భద్రత చట్టం, లాంటి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అటువంటి మహనీయుని ఈ దేశం కోల్పోవడం చాలా బాధాకరమని భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ చరిత్రలో నిలిచిపోతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, ఎల్లిన మురళి, రాదయ్య, కాసాని ప్రసాద్, ఎర్ర వసంతం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన హయాంలోనే పేద గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారని ప్రధానంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి చరిత్రలో నిలిచారని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

## పంచాయతీ కార్మికులకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*




గ్రామ పంచాయతీ కార్మికులకు ఎన్నికల వాగ్దానం మేరకు రూ.18వేల వేతనాన్ని ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ జెఎసి పిలుపు మేరకు స్థానిక ఎంపిఇఓ కార్యాలయం వద్ద రెండు రోజుల టోకెన్ సమ్మె ప్రారంభించారు. సమ్మెను ప్రారంభించిన పుల్లయ్య మాట్లాడుతూ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా కార్మికుల వేతనాలు పెంచక పోవడం దుర్మార్గమని అన్నారు. కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని అన్నారు. రూ.18వేల వేతనం అమలు చేయాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, కన్వీనర్ నరసింహారావు, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వెంకటప్పయ్య, ముత్తారావు, కన్నారావు, సురేష్, విజయ్, మంగరాజు, పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు నివాళులు



వైరా, డిసెంబర్27,ప్రభాతవార్త: భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థిక శాస్త్రవేతనత భారతదేశాన్ని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర వహించిన మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరమని వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేశారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎన్నో ఒడుదుడుగులు అనుభవిష్తూ దేశ ప్రధాని కాక ఎదిగి దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని, ఆర్‌బిఐ గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యునిగా, దేశ ఆర్థిక మంత్రిగా పివి.నర్సింహారావు మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి ఈ రోజు దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉందంటే దీని వెనుక మన్మోహన్ సింగ్ కృషి కష్టం ఎంతగానో ఉందని, దేశ ప్రజలు గర్వంగా చెప్పుకోదగనగ స్థాయికి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రయాణం కొనసాగిందని వారరు ఈ రోజు లేకపోవడం దేశానికి తీరని లోటని వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడినడ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైరర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జిల్లా నాయకులు పొదిలి హరినాథ్, కోసూరి శ్రీను, పొట్టపల్లి శ్రీను, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్, ఫణితి శ్రీను, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, మిట్టపల్లి శ్రీను, కన్నెగంటి హుస్సేన్, కర్నాటి హనుమంతరావు, కొల్లు రమేష్, పెద్దప్రోలు లక్ష్మయ్య, తాళ్ళ వసంతరావు, పోలా శ్రీను, ఎం.అన్వర్, రాయల పుల్లయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, తేళ్లూరి వీరయ్య, బొర్రా గోవిందరావు, దోసపాటి రవి, ఏదునూరి శ్రీను(బుజ్జి), మరికంటి శివ, తోటకూర గోపి, మందా జీవన్, తెలగారపు శ్రీను, ముత్యాల కోటేశ్వరరావు, బాసటి ఆనందరావు, తేజావత్ స్వామి, పమ్మి వెంకయ్య, కాకాటి ఏసు, కొమరినేని కిరణ్, బండారు తిరుపతిరావు, తిరపతి శ్రీను




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సాగులో ఉన్న ప్రతి ఎకరాకు భరోసా అందించాలి



వైరా, డిసెంబర్27,ప్రభాతవార్త: సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పంట పెట్టుబడి సహాయం రైతుభరోసా అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి వైరా మండలం గొల్లెనపాడు గ్రామం రైతు మహాసభలో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్రప్రభుత్వం అందించిన రైతుబంధు సాగులో లేని భూములకు ఇచ్చి ఉంటే అట్టి భూములకు రైతు భరోసా నిలుపుదల చేయవచ్చు కాని సాగులో ఉన్న భూములకు కోత విధించడం వలన రైతులకు, వ్యవసాయంకు భూములకు కోత విధించడం వలన రైతులకు, వ్యవసాయంకు నష్టం అన్నారు. ప్రభుత్వం రోజుకో రకంగా లీకులు ఇవ్వడం ద్వారా రైతులను గందరగోళంకు గురి చేస్తున్నారని అన్నారు. 31 రోజులుగా నిరహార దీక్షలో ఉన్న పంజాబ్ రైతు నాయకుడు జగ్జత్‌సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాతో చర్చలు జరిపి రైతులు డిమాండ్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి నల్లమోతు వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, రాజబాబు, కంచర్ల శ్రీనివాసరావు, కొణిదెన ధర్మారావు, చంద్ర ప్రసాద్, వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూకప్‌ను విజయవంతం చేయండి



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూకప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నెహ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి, గౌరవ సలహాదారుడు ఎస్కె అజీమ్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కె సలీం, టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్ బాబు, విద్యాసాగర్, పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో బీహార్ రాష్ట్ర అడిషనల్ ఛీఫ్ సెక్రటరి



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం బీహార్ రాష్ట్ర అడిషనల్ ఛీఫ్ సెక్రటరి డా.ఎన్.విజయలక్ష్మి దర్శించుకున్నారు. దేవస్థాన ఆవరణం వద్దకు చేరుకున్న ఆమెకు దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాద పూర్వకంగా మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూ ప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. విజయలక్ష్మి వెంట స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల



మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వనమా



వైరా, డిసెంబర్27,ప్రభాతవార్త: వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ని శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూరినత, కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, నూకల ప్రసాద్‌రావు, వైరా మండల మహాసభ అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కఉమార్, కొల్లా రాంబాబు, సముద్రాల మురళీకృష్ణ, కటకం శివకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ వైరా పట్టణ అధ్యక్షులు దారా వెంకటకృష్ణ, జల్లా అవినాష్, కొణతాలపల్లి నగేష్,మెంబర్‌షిప్ చైర్మన్ మిట్టపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# పట్టాభిరామునికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులో కొలువైఉన్న స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ఆంజనేయ మాలాధరులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకములు, నూతన పట్టు వస్త్రాలంకరణ, అష్టోత్తర శతనామావళి పూజార్చనలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలో పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు, గురుస్వాములు మల్లెబోయిన వెంకటేశ్వర్లు, గురుజ వీరాస్వామి, గుండె దుర్గయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధాన ప్రతులు దగ్ధం



*తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మార్కెటింగ్ దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నూతన మార్కెటింగ్ విధానం వలన ఇప్పటివరకు దేశంలో అనేక ప్రాంతాల్లో వారి ఉత్పత్తులను సంతల్లో అమ్ముకునే అవకాశం ఉందని, ఈ సంతల్లోకి అగ్రి బిజినెస్ ద్వారా ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చే పద్ధతులకు అవకాశం కల్పించిన ఈ నూతన మార్కెటింగ్ విధానం వలన అనేక మంది ఉపాధి కోల్పోతారని అన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, ఇంటి రాబాబు, చాపల కృష్ణయ్య, కటికి జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మోదుగు

*తల్లాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మోదుగు బాలకృష్ణను నియమిస్తూ బిసి సంఘాల జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య లేఖ పంపారు. మండల పరిధిలోని కొడవటిమెట్టకు చెందిన బాలకృష్ణ బిసి సంఘాల అధ్యక్షులు కృష్ణయ్యకు విధేయుడిగా కొనసాగుతుండగా రెండవ సారి ఏపికి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఏపిలో విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, అవసరమైతే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కూడా చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుత తనను ఏ లక్ష్యం కోసం అయితే బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘాల విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారో ఆ లక్ష్యం నెరవేర్చడం కోసం కృషిచేస్తానని ఈ సందర్భంగా కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణను పలువురు అభినందించారు.

# పలు కుటుంబాల్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*వేంసూర్,డిసెంబర్ 27 ప్రభాతవార్త.*

వేంసూర్ మండలం లోని కల్లూరుగూడెం గ్రామానికి చెందిన పులగం సత్యావతి. ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మరియు అమ్మపాలెం గ్రామానికి చెందిన సాధు తిరుపతయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరియు రాయుడుపాలెం గ్రామానికి చెందిన ఈడ. నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానర చంద్రశేఖర్ రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, ఫైజుద్దీన్, వెంకటేశ్వరరావు, రాము, అజయ్, రవి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ దంపతులకు ఘన సన్మానం

*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గల రెండు ఆర్‌సిఎం చర్చిలలో చర్చిల సంఘస్తుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలలో భాగంగా సంఘస్తుల ప్రేమ విందును ఏర్పాటు చేసి పెద్దకోరుకొండి విచారణ గురువులు ఫాదర్ జోజికి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు దంపతులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దకోరుకొండి విచారణ గురువులు జోజికి, తాళ్లూరు వెంకటాపురం ఆర్‌సిఎం చర్చి సంఘస్తులకు, మరియతల్లి సభ్యులకు, యూత్ పిల్లలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ సామేలు, పారా ప్రకాశం, వినుకొండ జయరాజు, వినుకొండ రాంబాబు, మర్సకట్ల రామారావు, వినుకొండ రాం బాబు, వినుకొండ దేవసహాయం, కందిమళ్ళ సుదర్శన్, కందిమళ్ళ నరేష్, మర్సకట్ల విష్ణు, కందిమళ్ళ సురేష్, వినుకొండ సుందరరావు, మర్సకట్ల డేవిడ్, పారా అనిల్, పారా చైతన్య, బీరెల్లి రామకృష్ణ, గోపాలమిత్ర కందిమళ్ళ విజయభాస్కర్, కందిమళ్ళ పుల్లారావు, జోజి, ప్రకాశం, మహిళలు బీరెల్లి రాహేలు, వినుకొండ ఆంథోనమ్మ, కందిమళ్ళ మరియమ్మ, మర్సకట్ల మేరమ్మ, పారా రాణెమ్మ, పారా సరోజిని పాల్గొన్నారు.

# వెల్లంకి స్టేట్‌కు మహర్దశ



*కల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

కల్లూరు గ్రామపంచాయితీ పరిధిలోని వెల్లంకి స్టేట్‌లో సుమారు 20 సంవత్సరముల నుండి రోడ్డు లేక చుట్టూరు వ్యవసాయ భూములు కావడంతో ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. గతంలో బీఆర్ఎస్‌కు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కనీసం పిడకెడు మట్టి కూడా చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ నివసించు వారిని చూసి తరించిపోయిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెంటనే సీసీ రోడ్డు మంజూరు చేయించారు. బొల్లం రామారావు ఇంటి వద్ద నుండి కరుణ ఇంటి వరకు రూ. 20 లక్షల వ్యయంతో 3.75 వెడల్పు, 355 మీటర్ల పొడవు, సిసి రోడ్డు సుమారు రూ. 20 లక్షల నిధులతో నిర్మించడం వలన వెల్లంకి స్టేట్ ప్రజలు అంతా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు : మట్టా



*సత్తుపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త*

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఆధ్వర్యంలో సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్లు మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా పదేళ్లపాటు పరిపాలన చేసి బడుగు బలహీన వర్గాల పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నారని పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా చేసిన మన్మోహన్ సింగ్ ఆనాడు ఎన్నో ఆర్థిక సంస్కార నలు ప్రవేశపెట్టి ఆయన దేశానికి చేసిన సేవలు మరచిపోలేమని వారన్నారు. మన్మోహన్ సింగ్ అకాల మృతి భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దంపతులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షుడు శివ వేణు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు ఎండి కమల్ పాషా పింగళి శామ్యూల్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు మందపాటి పద్మావతి జ్యోతి కంటే నాగలక్ష్మి కాంగ్రెస్ నాయకులు పలుబరు హాజరైన వారిలో ఉన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు స్వచ్ఛంద సంస్థ చేయూత



*పెనుబల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

సమారి టన్స్ ఫర్ ది నేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు శుక్రవారం రోగులకు ఉపయోగపడే సామాగ్రిని అందజేశారు. డిఎన్‌సి లయన్స్ క్లబ్, డాల్స్, టెక్సాస్ అండ్ ఆర్‌వి. ప్రసాద్ సంస్థల ఆధ్వర్యంలో లక్షన్నర రూపాయల విలువచేసే ఓటి డూమ్ లైట్, ఫాగ్ మిషన్, వీల్‌చైర్స్ ఇంఛార్జి ధర్మ మీటర్, బీపీ ఆపరేటర్, చైర్స్ అందజేశారు. సమారి టన్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత రామ్‌కుమార్, సభ్యులు ఆర్‌వి. ప్రసాద్, దామోదర్‌లు ఆసుపత్రి సూపరెండెంట్ కిరణ్‌కుమార్‌కి ఈ సందర్భంగా అందజేశారు. తమ స్వచ్ఛంద సంస్థ గిరిజనాభివృద్ధికి సహాయ సౌకర్యాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలతో పాటు అనేక ప్రభుత్వ కార్యాలయాలకు తమ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ వరుణ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



*పెనుబల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం పిలుపు మేరకు పెనుబల్లి మండల సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించి అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్‌ల కుటుంబాలను ఆదుకోవాలని శుక్రవారం వీఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు గల గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి మృతికి సంతాపం ప్రకటించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మందడపు అశోక్‌కుమార్ గోదా చెన్నారావు, తేజావత్ తావూ నాయక్, భూక్యా అప్పారావు, రాయపూడి మల్లయ్య, సోడె రాంబాబు, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం

*కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

టేకులతండా గ్రామంలో సపావట్ కిషన్ కుమార్తె కీర్తనశ్రీ కరణ్‌కుమార్ వివాహం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా నాయకులు మద్దినేని నర్సింహారావు, మాజీ ఎంపీపీలు జర్పల లక్ష్మణ్‌నాయక్, మాలోతు సరిరామ్ నాయక్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# భావితరాలకు డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్ఫూర్తిదాయకం

నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, దార్శనికుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయమని, భావితరాలకు డాక్టర్‌మన్మోహన్‌సింగ్ స్ఫూర్తిదాయకమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఘనంగా కొనియాడారు. దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిని పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఏఎంసి



చైర్మన్ వెన్నపూసల సీతారాములు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, సంతాపం తెలిపారు. ఈ సంతాపసభలో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడు, మంచి పరిపాలనాదక్షుడని, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే బలమైన ఆర్థికశక్తిగా నిలబెట్టిన శాస్త్రవేత్త అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన మౌనముని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ నాయకులు అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, రాయపూడి నారాయణరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, మంకెన వెంకటేశ్వరరావు, కసమర్లపూడి రమేష్, సామాల కోటేశ్వరరావు, కడియాల నరేష్, ధీరావత్ బాలాజీ, కొమ్మూరి నరేష్, గోళ్ళ శ్రీనివాసరావు, తేజావత్ శివాజీ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, చెరుకు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది

కూసుమంచి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :

దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని కూసుమంచి మండల నాయకులు పెండ్ర అంజయ్య అన్నారు. శుక్రవారం ఆయన భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్‌మోహన్ సింగ్ అకాల మరణంపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. దేశం గర్వించదగ్గ నాయకుడు మన్మోహన్‌సింగ్ అని అన్నారు. దేశంలో నేడు అమలవుతున్న ఆర్థికపరమైన పథకాలకు రూపకర్త మన్మోహన్‌సింగేనని తెలిపారు. తాను అంచెలంచెలుగా ఎదిగి భారత ప్రధానమంత్రిగా సేవలందించారని, ఆయన స్ఫూర్తితో దేశంలోని యువత ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## మాజీ ప్రధానికి జర్నలిస్టుల నివాళి



కూసుమంచి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :

దేశప్రధానికి మన్మోహన్‌సింగ్ అందించిన సేవలను స్మరిస్తూ కూసుమంచి మండలకేంద్రంలో శుక్రవారం జర్నలిస్టులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో పలువురు జర్నలిస్టులు, కాంగ్రెస్‌నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం గొప్పనాయకున్ని కోల్పోయిందని పేర్కొన్నారు. దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మన్మోహన్‌సింగ్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు. నేడు అయన మనమధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన రూపకల్పనచేసిన అనేక పథకాలు, చట్టాలు నేడు పేద,బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆసరాగా మారాయని ఉద్ఘాటించారు. ఆయన దేశంలోని పేదవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సేవలందించారని, ఆయన అకాలమరణం బాధాకరమని విచారం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, జిల్లపల్లి వెంకట్, గోవింద వెంకట్, రాయల రాంబాబు, కొమ్ము ప్రసాద్, ఇరుగు శ్రీనివాస్, కొమ్ము ప్రభాకర్, మంద మోహన్‌రావు, ఇమిడిశెట్టి సంతోష్, గరిణె నాగేశ్వరరావు, వందిరి వెంకటరెడ్డి, సురభినాయక్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ ఖలీం, బానోత్ శ్రీనివాస్, రాములునాయక్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమం వాయిదా

కూసుమంచి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :

తెలంగాణ అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తికి నేడు దళిత,బహుజన ఐక్యవేదిక ఆధర్యంలో నిర్వహించతలపెట్టిన సన్మాన కార్యక్రమం వాయిదా వేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ శుక్రవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణంకారణంగా రాష్ట్రంలో ప్రభుత్వం వారంరోజులపాటు సంతాప దినాలు ప్రకటించిన నేపథ్యంలో సన్మానకార్యక్రమం వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## చిరస్మరణీయుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్



కూసుమంచి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :

చిరస్మరణీయుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మహ్మద్ హాఫీజుద్దీన్ అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అకాల మరణంపట్ల మండలకేంద్రంలోని మినీ గాంధీభవన్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మన్మోహన్ చిత్రపటానికి నివాళులరినపంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు బీజం వేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ అని కొనియాడారు. ఆయన దేశ ప్రజలకు అనేక హోదాలలో పదవులు అనుభవించి అనేక కార్యక్రమాలతో దేశప్రజల సంక్షేమమే ధ్యేయంగా సేవలు అందించారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, నేషనల్ ఆరోగ్యమిషన్, సమాచారహక్కుచట్టం వంటి బహుళ ప్రయోజనాల పథకాల అమలుకు ఆధ్యుడు మన్మోహన్‌సింగ్ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకం మైసయ్య, కొండ శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..



కూసుమంచి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :

ఇందిరమ్మ రాజ్యం అంటే మోకాలులోతు బురదలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు జీవించడమేనా అని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి విమర్శించారు. కూసుమంచి మండలకేంద్రంలోని డబుల్ బెడ్‌రూం సముదాయాలలో చిన్న చిరుజల్లులు పడినా రోడ్లు బురదమయం అవుతున్నాయని, డబుల్ బెడ్ రూంలు ఇచ్చింది బడుగు, బలహీనవర్గాల ప్రజలకేనని, వారికి సౌకర్యాలు లోటులేకుండా చేయాల్సిన ప్రభుత్వం వారిపై వివక్ష చూపుతుందని దుయ్యబట్టారు. స్థానిక నాయకులు కావాలనే డబుల్ ఇండ్ల నిర్మాణాలవైపు సీసీ రహదారుల నిర్మాణం చేపట్టకుండా మంత్రికి తప్పుడు నివేదికలు ఇస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనైనా తమ బతుకులు మారుతాయోమోనని ఆశాభవంతో ఉన్న స్థానికుల ఆశలు అడియాశలు చేసేలా స్థానిక నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామంలో జనసంచారం లేని ఏరియాలకు సీసీ రహదారులు మంజూరు చేయించిన నాయకులు, జనం తిరిగే ఏరియాలలో రోడ్లు నిర్మించడంలేదని ఇది బాధాకరమన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిసరాలు అత్యంత దుర్భరంగా ఉన్నాయని, వెంటనే అధికార యంత్రాంగం, నాయకులు చిత్తశుద్ధితో ఆలోచించి రోడ్లనిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు, నవీన్, మల్లయ్య, కాలనీ వాసులు జానకిరాములు, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోవెలసేవ



నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు శుక్రవారం ఘనంగా కోవెలసేవ నిర్వహించారు. ఉదయం 6గంటలకు భక్తరామదాసు ధ్యాన మందిరం లోని శ్రీసీతారామాంజనేయ,లక్ష్మణ సమేత స్వామి వారలకు సుప్రభాతసేవ, మంగళ శాసనములు, మేలుకొలుపు, హారతిలను భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్ సమర్పించారు. అనంతరం పల్లకిసేవ జరుపుకుంటూ పురుషసూక్తం, శ్రీసూక్త సహితంగా తిరుప్పావై,పాశురం పఠించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తబృందం పాల్గొన్నారు.

## డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం



నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల శుక్రవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రం వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టోకెన్ సమ్మెలో భాగంగా నేలకొండపల్లికి వచ్చిన గ్రామ పంచాయతీ వర్కర్‌లు డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిచెందిన విషయం తెలుసుకుని నల్లబ్యాడ్జీలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు, కార్యదర్శి పొట్టపింజర బాబు, జాయింట్ సెక్రటరీ వాసుపల్లి అనిత, ప్రచార కార్యదర్శి తోళ్ళ వీరబాబు, సహాయ కార్యదర్శి కొలికపొంగు వీరబాబు, పలువురు గ్రామ పంచాయతీ వర్కర్‌లు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

నేలకొండపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

ఇటీవల కురిసిన వర్షాల వలన తడిసిన ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి గత నెల రోజులుగా ధాన్యంను కాంటాలు వేయకుండా నిర్లక్ష్యం చేయడంతో అకాల వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొర్రీలు పెడుతుండగా, మిల్లర్‌లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళను జరపకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, గొలుసు రవి, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట ఎంఆర్ఓపై..

# రెవెన్యూ మంత్రి డేగకన్ను?



**పొంగులేటి ప్రకటనతో రాష్ట్రవ్యాప్త చర్చ**

**అసలీ కార్యాలయంలో ఏం జరుగుతున్నది**

**దొంగవారసత్వాల ప్రస్తావన ఎందుకు వచ్చింది**

**ఏజన్సీ చట్టాలకు నిప్పుపెట్టినవాళ్లలో పెద్దలున్నారా**

**అట్టుడుకుతున్న అశ్వారావుపేట నియోజకవర్గం**

అశ్వారావుపేట, ప్రభాతవార్త

రాష్ట్రంపై ఓ కన్ను..దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంపై రెండో కన్ను అంటూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నట్లుగా ఓ పత్రిక కథనాన్ని అందించింది (వార్త కాదు). ఆ పత్రికలోని ఈ వార్త మండల ఏజన్సీని గడగడలాడించింది. కొన్ని వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. మొన్న గురువారం ఆయన స్వయంగా కార్యాలయాన్ని తనిఖీచేసి..చాలా సేపు అనేక కోణాల్లో వివరాలు అడిగారు. చాలా సమయాన్ని కేటాయించి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి లేవనెత్తిన అంశాల ప్రాతిపదికన పరిశీలించి చూసినప్పుడు.,ఆయన అంతరార్థాన్ని దాదాపుగా అంచనా వేయవచ్చు. అమాత్యులు ప్రధానంగా దృష్టిపెట్టింది ఏజన్సీలోని గిరిజనేతరుల భూవారసత్వాలు..పార్టేషన్లు. కొన్నేళ్ళుగా ఈ అంశాల్లోనే తీవ్రస్థాయిలో ఇక్కడి రెవెన్యూ ఆరోపణలను ఎదుర్కొంటున్నది. ఇంకాస్త లోతుల్లోకి వెళ్ళి తొంగిచూస్తే కొందరు అవరకుబేరులు నియితం నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిపొందినట్లు వార్తలు వచ్చాయి. ఓ మాజీ రాజకీయ ప్రముఖులు ఈ రికార్డుల సమగ్రస్వరూపాన్ని ఏడాదిక్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హైద్రాబాద్‌కి చేరవేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కోటానుకోట్ల ముడుపులు చేతులు మారుతూ 1/70 సవరణలకు తలదీపం పెడుతున్నారనే ఆరోపణలకు సంబంధించి మంత్రి పొంగులేటి వద్ద ఏదేని సమాచారం ఉన్నదా అనేది ఇప్పుడు అందరి బుర్రలనూ తొలిచివేస్తున్నది. లేకపోతే అంతటి ప్రముఖుడు ప్రత్యేకించి "దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం మీద తన డేగకన్ను ఉంటుందని" బహిరంగంగా ఎందుకు ప్రకటిస్తారు ? ఇది చిన్న విషయం కాదు. రాష్ట్రవ్యాప్తంగా 74 రెవెన్యూ డివిజన్లలో 594 మండల రెవెన్యూ కార్యాలయాలుండగా. ,ప్రత్యేకించి దమ్మపేటనే ఆయన ఎందుకు లక్ష్యంగా పెట్టుకున్నారనేది చాలా ఆసక్తిగా ఉంది.

వారసత్వాల విషయంలో అవి నిజమైనవైతేనే ఆమోదించాలని ప్రత్యేకంగా సూచన చేశారు. దీన్నిబట్టి చూస్తే ఏజన్సీలో గిరిజనేతరుల మధ్యన భూక్రయవిక్రయాలు లేవు కాబట్టి..కేవలం కుటుంబ సభ్యుల మధ్యన "పార్టేషన్ లేదా వారసత్వమే" అనుమతిస్తారు కాబట్టి., పైగా దగాకోర్ ధరణి చేతుల్లో ఉండికాబట్టి, క్లాస్-1 లేదా క్లాస్-2 రక్తసంబంధాలు కాకున్నా.,అడ్డగోలుగా మ్యుటేషన్లు ఏమైనా చేసిపారేశారా ? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఐతే 1/70 చట్టాన్ని ధర్మంతో కలిపి చూడకూడదు. ఎందుకంటే దమ్మపేట మండల ఏజన్సీలోని చాలామంది పేద రైతులు దశాబ్దాల కాలంగా రికార్డుల్లేక అవస్థలు పడుతున్నారు. ఒకవేళ ఇలాంటి వాళ్ళెవరైనా చట్టాన్ని తప్పించినా..ఇది వాళ్ళబతుకు తెరువుకాబట్టి చట్టాన్ని కాలదన్ని పాస్‌పుస్తకాలు పొందినా అది ధర్మమని అనడానికి ఎవరికీ సందేహాలు అవసరం లేదు. కానీ అవరకుబేరులు నియితం లబ్ధిపొందుతున్నారనే ప్రచారం నిజమైతే మాత్రం ప్రభుత్వాలు ఆలోచించాల్సిందే. అందులో సందేహం లేదు. ఇదే అంశంమీద ఏదైనా రాష్ట్రస్థాయిలో తవ్వకాలు మొదలయ్యాయా అనేది సందేహంగా ఉన్నది. ఇదేఅయితే చాలా కీలక రాజకీయ పర్యవసానాలు జరుగుతాయి.

**అవినీతిని దార్లు వేసిన ధరణి**

వారసత్వాలను నిజాయితీగా పరిశీలించాలని రెవెన్యూ మంత్రి ఆదేశించడం ఆహ్వానించదగ్గ పర్యవసానం. ఐతే కొద్దిరోజుల్లో కన్నుమూస్తుందంటూ ప్రచారం సాగుతున్నా ఇప్పటికీ చావురాని "ధరణి పోర్టల్" అవినీతికి బాటలు వేస్తున్నది. ఏజన్సీలో నిజమైన వారసత్వాలను మాత్రమే అనుమతించాలని గిరిజన చట్టాలు చెప్పినా ధరణిలో మాత్రం "పార్టేషన్" అనే మాడ్యూల్‌ని పెట్టి వదిలేశారు. చట్టానికి విరుద్ధంగా భూములు కొనుగోలు చేసిన సందర్భాల్లో కొనుగోలు దారుడు-అమ్మకం దారుడు ఇద్దరూ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి "మేమిద్దరం వారసులం" అంటూ మౌఖిక వాంగ్మూలం(సెల్ఫ్ డిక్లరేషన్) ఇచ్చేస్తే చాలు తహశీల్దార్లు వరమానందం పొ ంది సంతృప్తి పొందుతారు. వెంటనే ఆ కుటుంబ సభ్యుల మధ్యన పార్టెషన్ ఐపోతుంది. మ్యుటేషన్ పూర్తయి పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా వచ్చేస్తాయి. నిజానికి కొన్నవాడికీ అమ్మినవాడికీ మధ్య ఏలాటి చుట్టరికమూ ఉండదు. అయినా దర్జాగా ఆ భూస్వామి కుటుంబంలో క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3 క్యాటగిరిల వారసత్వం వచ్చేస్తుంది. ఇదేంటని నిలదీస్తే ధరణిలో అంతే ఉంది. మేం దానిప్రకారమే చేశాం. ఈ సెల్ఫ్‌డిక్లరేషన్లు అవాస్తవమైతే "పోలీస్ కేసు పెడతామంటూ" తహశీల్దార్లు తప్పుకుంటున్నారు. ఇదెక్కడి ఆటవిక రాజ్యం. ఏవడైనా పట్టుకుని బయటపెడితే "అన్‌సైన్" ఆప్షన్ ఉండనే ఉందిగా. తీసుకున్న డబ్బులు కూడా వెనక్కి ఇవ్వని దుష్టాంతాలు ప్రభాతవార్త వద్ద బోలెడు. అంతేకాదు ఈ అక్రమాన్ని పట్టుకోవడం కూడా చాలా కష్టం. అమ్మింది ఎవరు ? దాన్ని కొన్నదెవరు ? వీరి మధ్య వారసత్వ బంధమేంటి ? మ్యుటేషన్ పొందినవారు ఇచ్చిన సెల్ఫ్‌డిక్లరేషన్ ఎంటి ? సంబంధిత ఆర్ఐ జారీచేసిన విచారణా నివేదిక అందులో పొందుపరిచారా ? నిజానికి హిందు వారసత్వచట్టం ప్రకారం వారసత్వాల ధృవీకరణ అవసరం లేకుండానే ఆ ప్రస్తావన తీయకుండానే అప్పటికప్పుడు అమ్మేవారి కొనేవారి మధ్యన వారసత్వాన్ని ధృవీకరించే అధికారం అసలు తహశీల్దార్‌కి ఎవరిచ్చారు ? ధరణిలో సందు ఉంది కాబట్టి మీ ఇష్టానుసారం చేసేస్తారా ? వీటిపై అవినీతివరుల కాలర్‌పట్టుకునే యంత్రాంగం దురదృష్టవశాత్తూ మనవద్ద లేదు. ధరణి మ్యుటేషన్ నుంచి ఆ వివరాలు కూడా బయటకు వచ్చే పరిస్థితి లేదని ఇదే దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలోని ఓ మహిళా ఉద్యోగి గతంలో ప్రభాతవార్త వద్ద వాపోయారు. తహశీల్దార్ల మొండి ధైర్యంకూడా ఇదే. ఇన్ని విఘ్నాల మధ్యన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి "దమ్మపేట కార్యాలయంమీద కన్నేసినా వేయకున్నా" ఒకటే.

ఎందుకంటే అవినీతి ఆర్గనైజ్ ఐపోయింది. ప్రస్తుతం ప్రచారం జరుగుతున్నట్లు పెద్దచేపల్లి, తిమింగలాల్ని గాలమేసి పట్టిపారేసినా సమాజం బాధపడదు. పైగా సంబర పడుతుంది. ఆ పని ప్రస్తుత పాలకులు చేయగలుగుతారా లేదా అనేది కాలమే చెబుతుంది. అదే సమయంలో ఏజన్సీలోని పేద గిరిజనేతర రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిమీదా ఉంటుంది.

## గిరిజన సాంప్రదాయాలు రామయ్య భక్తులకు తెలిసేలా ఏర్పాట్లు

**-తక్కువ ధరకు భక్తులకు గోదావరి బోటు షికారు**

**-టూరిస్టులకు అన్ని వివరాలు తెలిసేలా సంబంధిత అధికారులు క్యాంపెయినింగ్ చేయాలి**

**-క్యాంపెయింగ్ నుంచి కరకట్టలోని స్టాల్స్ వరకు విద్యుత్ దీపాలంకరణ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి మరియు జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గిరిజనుల ఆచార వ్యవహారాలు దేవస్థానముకు వచ్చే భక్తులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలను సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సదాతీరే విధంగా, గిరిజన కల్చర్ కు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్ల ప్రదేశాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 10, 11 తేదీలలో జరుగు ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తులు అధికంగా వస్తుంటారని భక్తులు గోదావరిలో విహారయాత్ర చేసే విధంగా తెప్పలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మత్స్యకారులకు శిక్షణ ఇప్పి తక్కువ రేట్ లో భక్తులు విహరించేలా చూడాలని ఇరిగేషన్ ఏఈ వెంకటేష్మ్మ ఆదేశించారు. అలాగే క్యాంపెయింగు భక్తులు రాత్రిపూట బస చేయడానికి ఏర్పాటు చేసే హాట్ చూపరులకు అందంగా ఉండేలా తయారు చేయాలని ఐకెపి సిబ్బందికి ఆదేశించారు. క్యాంపెయింగ్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా తొమ్మిదవ తేదీ నుండి టూరిస్టులకు అందుబాటులో ఉండేలా క్యాంపెయింగ్ లో బస చేసి ఐటీడీఏలోని మ్యూజియమును సందర్శించి రాత్రి క్యాంపింగ్ లో బస చేస్తారని, పదో తేదీ నాడు కిన్నెరసాని బొజ్జగుప్ప గ్రామంలోని దర్శనీయ స్థలాలు చూసిన తర్వాత 11వ తేదీ నాడు బెండలపాడులోని వెదురు కర్రలతో తయారుచేసిన సామానులు అక్కడున్న పరిసరాలు చూసి టూరిస్టులు వారి స్వగ్రామాలకు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. క్యాంపెయింగులో బస చేసే టూరిస్టులకు ప్రత్యేకించి శుభ్రతకు సంబంధించిన కిట్ బ్యాగులు సరసమైన ధరలకు అందించాలని, కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో గిరిజన వంటకాలు, తృణధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలు, మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, క్యాంపెయింగ్ మొదలుకొని కరకట్టలోని స్టాల్స్ వరకు విద్యుత్ దీపాలు అలంకరణ తప్పనిసరిగా ఏర్పాట్లు చేయాలని జనవరి 5వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కావాలని అన్నారు. క్యాంపెయిన్ కి వచ్చే టూరిస్టులకు మరియు భక్తులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపీఎం జగదీష్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్నాకి పోలవరం ఎంఎల్ఏ పరామర్శ

అశ్వారావుపేట అర్బన్: ప్రభాతవార్త

స్థానిక క్యాటరింగ్ కాంట్రాక్టర్ ధీరజ్‌మున్నాని పోలవరం ఎంఎల్ఏ తెల్లం బాలరాజు పరామర్శించారు. మున్నాకు కుమారుడు జన్మించి మరణించిన నేపథ్యంలో బాలరాజు శుక్రవారం రాత్రి వారి కుటుంబాన్ని కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఆ నియోజకవర్గ నాయకులు పలువురు ఉన్నారు.

## మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

**-పొదెం వీరయ్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయంలో దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల, సంతాపం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించే కార్యక్రమం భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన రాజకీయం, ఆర్థిక రంగాలలో దేశానికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం బస్తాలను

# మిల్లులకు తరలించాలి: బొంతు రాంబాబు

*కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*
ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కాటాలు వేసిన బస్తాలను మిల్లులకు వెంటనే తరలించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.కామేపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను తెలంగాణ రైతు సంఘం బృందం అడిగితెలుసుకున్నారు.రైతులు నెల రోజులు నుంచి కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నామని వివరించారు.కాటాలు వేసిన బస్తాలు 10రోజులు గడిచినా మిల్లులకు తరలించడం లేదన్నారు.ఈ విషయం పై తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సివిల్ సప్లై జిల్లా అధికారి గంటా శ్రీలతకు ఫోన్‌లో సమస్యలను వివరించారు.స్పందించిన శ్రీలత వెంటనే స్దానిక తహాశీల్దార్, వ్యవసాయ



అధికారులు,కొనుగోలు సిబ్బందితో మాట్లాడి సిరియల్ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు మిల్లులకు తరలిస్తామని హామీ ఇచ్చారు.2రోజులలో కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యంను పూర్తిగా తరలిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణలు మాట్లాడుతూ.... ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు పడుతూ మరోవైపు వాతావరణ మార్పులు వలన ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయం చేస్తున్నారని అన్నారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, కాటినేని కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాసరావు, ఉపేందర్, రామారావు, నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

*కామేపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*
మాజీ దేశ ప్రధాని,గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్‌సింగ్ మృతి తీరని లోటని వారి సేవలు ఎన్నటికి మరువలేనివని ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్యలు పేర్కొ న్నారు.కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మన్మోహన్‌సింగ్ సంతాప సభలో వారు పాల్గొని ప్రసంగించారు.మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశానికి, ప్రజలకు, పార్టీకి ఆయన చేసిన సేవలను



కొనియాడారు.మన్మోహన్‌సింగ్ ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వారం రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, మాజీ ఎంపీపీలు జర్పుల లక్ష్మణ్‌నాయక్, మాలోతు సరిరామ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు, ఇట్టా శ్రీనివాసరావు, ఎల్లమద్ది నర్సింహారావు, బానోత్ నర్సింహా నాయక్, శీలం పుల్లయ్య, చామంతుల విశ్వనాథం, మాలోత్ ప్రేమ్‌కుమార్, రాంబాబు, జర్పుల రాజేష్, లావుడ్యా వినోద్, నల్లమోతు వెంకటనర్సయ్య,పర్షియా, సుమన్ నాయక్ తదితరులు పాల్గొని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.తొలుత మన్మోహన్‌సింగ్ మృతికి సంతాప సూచికంగా మౌనం పాటించారు.

## సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలి

## 5 మండలాలకు తాగు సాగునీరు అందించాలి..

## మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలి..

## తెలంగాణ జన సమితి డిమాండ్..

*కారేపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్ధ*
సీతారామ ఫేస్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలని ఐదు మండలాలకు తాగు సాగునీరు ఇవ్వాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు మండల కేంద్రంలో కారేపల్లి లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపగాని శంకర్రావు మాట్లాడుతూ కారేపల్లి కామేపల్లి గార్ల ఇల్లందు బయ్యారం మండలాలకు తాగు సాగునీరు అందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫేస్ వన్ కాలువను టిఆర్ఎస్ ప్రభుత్వమే ఉల్లంఘించి నిర్మాణాన్ని చేపట్టకా పోవడం తో ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయాన్ని . చేసిందన్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సీతారామ ప్రాజెక్ట్ ఫేస్ వన్ కాలువ నిర్మాణం చేపట్టి ఏజెన్సీ ప్రాంతానికి త్రాగు సాగునీరు అందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మంత్రులు సైతం ఈ కాలువ నిర్మాణం పై ఉదాసీనతగా వ్యవహరించడం తగదన్నారు, సీతారామ ప్రాజెక్టు ఫేస్ 2 కాలువను త్వరగా పూర్తి చేసేందుకు తాపత్రయ పడుతున్న తీరు చూస్తే చవతి తల్లి ప్రేమను ఇల్లందు నియోజకవర్గ ప్రజలపై కురిపిస్తున్నారనిపిస్తుంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్నేరు ప్రాజెక్టు నిర్మాణంలో కూడా టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు 50 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మున్నేరు ప్రాజెక్టును నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ వారి ప్రభుత్వం సరైన రీతిలో స్పందించి ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారక రామారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం కన్వీనర్ బట్టు రాజేందర్ నాయక్, రఘునాథపాలెం మండలం కన్వీనర్ ఉన్నాం సతీష్ కుమార్ గార్ల మండలం కన్వీనర్ ఎడ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు